విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫొన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/
ములుగు | సంపుటి : 02 | సంచిక : 103 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 15 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


2లో

ఆప్ కి బార్ కిసాన్ సర్కార్ అంటే..
## రైతుకు బేడీలు వేయడమా..!
న్యాయమడిగినందుకు అన్నదాతకు సంకెళ్లా..?
ట్విట్టర్ వేదికగా మండిపడ్డ వైఎస్ షర్మిల


2లో

ఇంద్రకరణ్ రెడ్డికి
## సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి
ఏ గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించారో అక్కడే ఓట్లు అడగాలి
ఇందిరమ్మ ఇల్లు కట్టిన ప్రాంతాల్లో మేం ఓట్లు అడుగుతాం..


2లో

## బీహార్ లో సైబర్ నేరగాళ్లను పట్టుకున్న తెలంగాణ పోలీసులు
సిమెంట్ కంపెనీల పేరుతో మోసాలు



# మద్యం "షాపులే" ₹ 2 వేల నోట్ల మార్పిడి కేంద్రాలు ?

వివరాలు 2లో..

- షాపుల్లోని సూపర్‌వైజర్లతో డీల్
- రాజకీయ నాయకులకు రహదారిగా మద్యం దుకాణాలు
- రోజు వారీ అమ్మకాల్లో 80 కోట్లలో సగం 2 వేల నోట్లే..?
- బ్యాంకు మేనేజర్లలో లేవనెత్తుతున్న అనుమానాలు
- సెప్టెంబర్ లోపు పెద్ద నోట్ల మార్పిడికి రంగం సిద్ధం..?

దేశ వ్యాప్తంగా ? 2 వేల నోట్ల రద్దు కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. కాగా సామాన్యుడి కంటే బడా బాబులు, రాజకీయ నాయకులలో బాంబు పేలినంత పనైంది. ఇక ఈ సందర్భంలో తెలంగాణలో రాబోవు సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులు పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులను (డబ్బు) సమాకుర్చుకొని సిద్ధంగా ఉన్నారనె ఊహగాణాలు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రచారం జరగడం తెలిసిన విషయమే.. తర్వాత 2 వేల నోట్ల మార్పిడి వారికి భారీ తలనొప్పిగా మారిందని వినికిడి. కాగా ఎలాగైనా మార్పిడి జరపాలనే ఉద్దేశ్యంతో మార్గాలను చూడగా బంకులు.. మద్యం షాపులు బెస్ట్ ఆప్షన్ గా గుర్తించి వాటి ద్వారా మార్పిడికి పాల్పడుతున్నారనే సందేహాన్ని బ్యాంకర్లు వ్యక్తం చేస్తున్నారు. - తీన్మార్ న్యూస్, హైదరాబాద్

## బీసీ కులవృత్తుల వారికి రుణాల మంజూరుకు
# మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలోని బీసీ కులవృత్తులు, చేతి వృత్తిదారులకు ఆర్థిక సాయానికి సంబంధించి ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేసింది. కుటుంబంలో ఒకరికి ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. గ్రామాల్లో రూ. 1.50 లక్షలలోపు, పట్టణాల్లో రూ.2 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. 18 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సున్న వాళ్లు మాత్రమే అర్హులు. దీనికి సంబంధించిన వెబ్సైట్ను మంత్రి గంగుల కమలాకర్ ఉదయం ప్రారంభించారు. ఆర్థిక సాయం కోసం https://tsobmms-bc. cgg. gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫొటో, ఆధార్,కులధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.




2లో..

## ఐదేళ్ల బాలికపై హత్యాచారం
తలపై రాయితో బాదిన దుండగుడు



అరెస్ట్ చేయాలంటే
## సంకెళ్ళు తప్పనిసరిగా వేయాలా..
- బేడీలు (సంకెళ్లు) వేస్తే ఆర్టికల్స్ 14,19,21 విరుద్ధం
- రైతులకు బేడీలు వేయడం సుప్రీంకోర్టు మరియు జాతీయ హక్కుల కమిషనర్ ఆదేశాలకు వ్యతిరేకం
- అరెస్టు చేసినప్పుడు సంకెళ్లువేయవచ్చు అని ఏ చట్టంలో పేర్కొనలేదు
- అరెస్టు అంటే ఏమిటో చట్టములో ఎక్కడ నిర్వహించలేదు
- వారెంట్ కేసుల్లో కూడా అరెస్టు చేయడానికి ప్రత్యేక అనుమతులు తీసుకొని సంకెళ్లు వేయాలి
- బేడీలు వేస్తే నష్ట పరిహారం



రేపటి సంచికలో..

న్యాయవాది
ఎస్.ఆర్.ఆంజనేయులు



ప్రైవేట్ హాస్టళ్ల
# దోపిడీ
- అమాంతంగా పెంచిన ఫీజులు
- రూ.6 నుంచి రూ.8 వేలు వసూలు
- పోటీ పరీక్షలే అందునుగా ఇష్టారాజ్యం
- ఆందోళనలో నిరుపేద అభ్యర్థులు
- నిర్వహణను పట్టించుకోని జీహెచ్ఎంసీ, ఫుడ్‌సేఫ్టీ అధికారులు..?

2 లో..

# మద్యం "షాపులే" ?

# ₹ 2 వేల నోట్ల మార్పిడి కేంద్రాలు

**షాపుల్లోని సూపర్‌వైజర్లతో డీల్**

**రాజకీయ నాయకులకు రహదారిగా మారిన మద్యం దుకాణాలు**

**రోజు అమ్మే మద్యం అమ్మకాల్లో 80 కోట్లలో సగం 2 వేల నోట్లే..?**

**బ్యాంకు మేనేజర్లలో లేవనెత్తుతున్న అనుమానాలు**

**సెప్టెంబర్ లోపు పెద్ద నోట్ల మార్పిడికి రంగం సిద్ధం..?**



**హైదరాబాద్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలో ఒక్కో మద్యం షాపులో సగటున రోజుకు రూ.2లక్షల వ్యాపారం జరుగుతోంది. ఇందులో దాదాపు సగం అంటే రూ.లక్ష. రూ.2 వేల నోట్లే వచ్చాయంటూ బ్యాంకుల్లో జమ చేస్తున్నారు. రూ.2 వేల నోట్లను వ్యక్తిగతంగా బ్యాంకుకు వెళ్లి మార్చుకోవాలంటే రూ.20 వేల పరిమితి ఉంది. అదే మద్యం షాపు ద్వారా అయితే అపరిమితంగా నోట్లు మార్చుకోవచ్చు. మద్యంషాపుల నుంచి వచ్చే నోట్లను బ్యాంకులు తిరస్కరించలేవు. కానీ గత కొద్ది రోజుల నుంచి మద్యం షాపుల నుంచి వస్తున్న నోట్లను చూస్తుంటే బ్యాంక్ మేనేజర్లలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల పెద్ద నోట్లు వద్దని చెబుతున్నట్లు తెలిసింది.

### షాపులే మార్పిడి కేంద్రాలు

గత రెండు మూడేళ్ల నుంచి రూ.2వేల నోట్లు దాదాపుగా కనుమరుగయ్యాయి. బ్యాంకులకు వెళ్లిన నోట్లను ఆర్‌బీఐ తీసుకుని, వాటి స్థానంలో ఇతర చిన్న నోట్లు ముద్రించింది. దీంతో దాదాపుగా రూ.2వేల నోట్లు లేవనే అందరూ భావించారు. గత నెల 19న ఆ నోట్లను ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించగానే అనూహ్యంగా ఇప్పటివరకూ కనిపించకుండా పోయిన గులాబీ నోట్లు వెలుగులోకి వచ్చాయి. బ్యాంకులకు వెళ్లి మార్చుకోవాలంటే రూ.20వేల పరిమితి ఉంది. ఒకేసారి రూ.50వేలు దాటి జమచేస్తే పాన్ నంబరు ఇవ్వాలి. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించిన రాజకీయ నేతలు మద్యం షాపులను ఎంచుకున్నారు. ఎందుకంటే రాష్ట్రంలోని 2934 మద్యం షాపులు ప్రభుత్వ అధీనంలో నడుస్తున్నాయి. అక్కడ పనిచేసే సేల్స్‌మెన్, సూపర్‌వైజర్లు అంతా అధికార పార్టీకి సన్నిహితులే. రాష్ట్రంలో రోజుకు రూ.80కోట్ల మద్యం వ్యాపారం సాగుతుంటే అందులో దాదాపు రూ.60కోట్లు ఈ షాపుల్లోనే జరుగుతోంది. ఇప్పుడు ఆ నగదులో ఎక్కువగా గులాబీ నోట్లే కనిపిస్తున్నాయి.

### ఎలా చేస్తున్నారు..?

ప్రభుత్వ మద్యం షాపుల్లో రోజుకు రూ.లక్షన్నర నుంచి రూ.3లక్షల అమ్మకాలుంటాయి. అందులో రూ.2వేల నోట్లను చేర్చేందుకు పలు మార్గాలను ఎంపిక చేసుకున్నారు. తొలుత కొందరు నాయకులు వారి డ్రైవర్లు, అటెండర్లకు పెద్ద నోట్లు ఇచ్చి మద్యం కొనుగోళ్ల ద్వారా మార్పించే ప్రయత్నాలు చేశారు. అయితే ఒకట్రెండు రోజుల తర్వాత ఇలా చేస్తే సెప్టెంబరు నాటికి మొత్తం నోట్లు మార్చడం సాధ్యపడదని తేలిపోయింది. దీంతో ఒకేసారి నోట్లు మార్చుకునేలా షాపుల్లోని సూపర్‌వైజర్లతో డీల్ మాట్లాడారు. ఎలాగూ మనోళ్లే కావడం, మరీ కాదంటే ఎంతోకొంత కమీషన్ ఇచ్చి అయినా నోట్లు మార్చేలా సెట్ చేశారు. వాస్తవానికి షాపుల్లో సామాన్య వినియోగదారులు రూ.2వేల నోటు ఇస్తే తీసుకోవడం లేదు. కనీసం రూ.వెయ్యికి పైగా కొనుగోలు చేస్తేనే అంగీకరిస్తున్నారు. రాష్ట్రంలో మందు తాగేవాళ్లలో ఎవరూ రూ.వెయ్యి కొనుగోళ్లు చేయరు. అలాంటప్పుడు ఇన్ని పెద్ద నోట్లు షాపులకు ఎలా వస్తున్నాయి? అంటే డీల్ సెట్ చేసుకున్న వారు రోజూ ఉదయం సూపర్‌వైజర్లకు మార్చాల్సిన నోట్లు ఇస్తారు. అనంతరం ఆ మేరకు వ్యాపారం జరిగాక ఫోన్ చేయగానే నేతల మనుషులు వచ్చి వాటిని తీసుకెళ్తారు. మరికొన్ని చోట్ల రోజంతా వ్యాపారం సాగుతుంది. తర్వాత రోజు ఉదయం ఆ నగదును బ్యాంక్‌లో జమ చేసే సమయంలో చిన్న నోట్ల స్థానంలో రూ.2వేల నోట్లు పెడుతున్నారు. మరికొందరు చోటా నేతలు బెల్టు షాపుల కోసం పెద్దఎత్తున కొనుగోలు చేసే మద్యాన్ని పూర్తిగా రూ.2వేల నోట్లతోనే కొంటున్నారు.

### పెట్రోల్ బంకుల్లోనూ...

మద్యం షాపుల్లో అమ్మే రూ.60 కోట్లలో దాదాపుగా రూ.40 కోట్లు పెద్దనోట్లేనని తెలిసింది. ఇవి కాకుండా కొందరు పెట్రోల్ బంకులను నోట్ల మార్పిడికి కేంద్రాలుగా మార్చుకుంటున్నారు. రూ.10కోట్ల మేర మార్చేస్తున్నారు. వెరసి ఒక్క రోజులోనే .50కోట్లు విలువైన పెద్ద నోట్లను చిన్న నోట్లుగా మార్చుకుంటున్నారు. ఇలా నెలలో 1500కోట్ల వరకు మార్చేఅవకాశం ఉంది.

## ఇంద్రకరణ్ రెడ్డికి సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

**ఏ గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించారో అక్కడే ఓట్లు అడగాలి**

**ఇందిరమ్మ ఇల్లు కట్టిన ప్రాంతాల్లో మేం ఓట్లు అడుగుతాం..**

**హైదరాబాద్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో ధరణి పోర్టల్ ను ఇన్ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్స్ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ఏకైక నాయకురాలు సోనియాగాంధీ. తెలంగాణ ఇచ్చిన సోనియాకు కృతజ్ఞతగా రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి అన్నారు. నిర్మలకు చెందిన శ్రీహరిరావు పార్టీలో చేరిక సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. పార్టీలోకి వచ్చిన శ్రీహరిరావుకు సాదర స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. పార్టీ గెలుపుకోసం పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. నిర్మల్ జిల్లా నుంచి కాంగ్రెస్ కుటుంబంలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుంది. కొందరు పార్టీని వీడితే నాయకులే ఉండరన్నట్లు వ్యవహరించారు. కానీ అంతకంటే బలమైన నాయకులు పార్టీలోకి వచ్చారు. కచ్చితంగా నిర్మల్ అసెంబ్లీలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తుంది. కొడంగల్లో గెలవడం ఎంత ముఖ్యమో నిర్మల్ నియోజకవర్గంలో గెలవడం అంతే ప్రాధాన్యతగా తీసుకుంటాం. ఇంద్రకరణ్ రెడ్డికి సవాల్ విసురుతున్నా.. ఏ గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించారో ఆ గ్రామంలోనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలి.. ఇందిరమ్మ ఇల్లు కట్టిన ప్రాంతాల్లో మేం ఓట్లు అడుగుతాం.. ఇందుకు ఇంద్రకరణ్ రెడ్డి సిద్ధమా.. కేసీఆర్ మోసాన్ని భరించే ఓపిక తెలంగాణ ప్రజలకు లేదు. తెలంగాణ సమాజం తిరగబడే సమయం ఆసన్నమైంది. కేసీఆర్ చేతిలో మోసపోయిన వారి జాబితాలో శ్రీహరిరావు మొదట్లో ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మల్ జిల్లాను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాం. ఆదిలాబాద్ జిల్లాలో 10కి కనీసం 8 సీట్లు గెలిపించుకోవాలి. తెలంగాణలో ఒక నిశ్శబ్ద విప్లవం, ఒక తుపాన్ రాబోతోంది. నాయకులు గ్రామాల్లోకి వెళ్లి ప్రతి గుండెకు చేరాలి అని రేవంత్రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బీహార్‌లో సైబర్ నేరగాళ్ళను పట్టుకున్న తెలంగాణ పోలీసులు

**సిమెంట్ కంపెనీల పేరుతో మోసాలు**



**హైదరాబాద్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):** సిమెంట్ కంపెనీల నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ ఆన్లైన్ లో ప్రచారం చేయడం ద్వారా లక్షలాది రూపాయల మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరగాళ్ళని అరెస్టు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సిమెంట్ కంపెనీల నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ ఆన్లైన్ లో ప్రచారం చేయడం ద్వారా లక్షలాది రూపాయల మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరగాళ్ళని అరెస్టు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల్ మహాజన్ అంతర్రాష్ట్ర నిందితుని వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని నలంద జిల్లా చామర్ గ్రామానికి చెందిన కుందన్ అనే యువకుడు విలాసాలకు అలవాటుపడి సైబర్ మోసాలే ధ్యేయంగా సిమెంట్ కంపెనీల నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ను ఆన్లైన్ లో ప్రచారం చేస్తూ అమాయకులను మోసం చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నాడని ఎస్పీ వెల్లడించారు. 9వ తరగతి వరకే చదివిన కుందన్ కంప్యూటర్ కోర్సులు నేర్చుకొని సైబర్ మోసాలకు పూనుకున్నాడని ఆయన తెలిపారు. ఈ కోవలోనే ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఉత్తం అంజయ్య బిర్లా ఏ వన్ నాన్ ట్రేడ్ సిమెంట్ కోసం ఆన్లైన్లో వెతికి కుండన్ ఏర్పాటు చేసిన నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ 18004192877కు ఫోన్ చేశారని, తనను తాను కంపెనీ ప్రతినిధిగా చెప్పుకున్న కుందన్ నాన్ ట్రేడ్ సిమెంట్ సరఫరాకు ఒప్పుకొని 640 సిమెంట్ బస్తాల కోసం రూ.1,69 వేల 600 రూపాయలు చెల్లించాలని కోరినట్లు ఎస్పి వివరించారు. నిందితుడు కుందన్ మాటలు నమ్మిన ఉత్తం అంజయ్య, నిందితుని బ్యాంక్ అకౌంట్లో గత నెల తొమ్మిదవ తేదీన డబ్బులు జమ చేశారని అన్నారు. అయితే సిమెంట్ బస్తాలు పంపకపోవడంతో తిరిగి నిందితుడు కుందన్ కు ఫోన్ చేయగా వెయ్యి బస్తాలు అయితేనే పంపిస్తానని చెప్పడంతో మరో 360 బస్తాల కోసం రూ.95400 రూపాయలను నిందితుని ఎకౌంట్లో అంజయ్య జమ చేశాడని ఎస్పీ తెలిపారు. తెలియని నంబర్ల నుండి ఫోన్లు గాని మెసేజ్లు గాని రాగానే ఆశపడి మోసపోకుండా ఉండాలని ఆయన కోరారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే (%ఖఖఖ.ఎఎవతీఎతీఅఎవ.ద్రశీజ.ఱఅ%) లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేసి ఫిర్యాదు. చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది తక్షణమే స్పందిస్తారని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట్ సి.ఐ మోగిలి పాల్గొన్నారు.






# ప్రైవేట్ హాస్టళ్లలో దోపిడీ

**అమాంతంగా పెంచిన ఫీజులు**

**రూ.6 నుంచి రూ.8 వేలు వసూలు**

**పోటీ పరీక్షలే అందునుగా ఇష్టారాజ్యం**

**ఆందోళనలో నిరుపేద అభ్యర్థులు**

**నిర్వహణను పట్టించుకోని జీహెచ్ఎంసీ, ఫుడ్‌సేఫ్టీ అధికారులు..?**

**హైదరాబాద్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని ప్రైవేట్ హాస్టళ్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పోటీ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో దొరికిన కాడికి దోచుకోవాలనే ధోరణితో నిరుపేద అభ్యర్థులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యంగా అహోరాత్రులు శ్రమిస్తున్న సమయంలో ఆర్థిక సమస్యలు వేధిస్తుండడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం గ్రూప్-1 పరీక్ష నిర్వహించగా, జూలై 1న గ్రూప్-4, ఆగస్టు 29,30 గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఆయా పరీక్షలకు హాజరై ఉద్యోగాలు సాధించేందుకు నగరానికి వచ్చిన అభ్యర్థులకు ప్రస్తుతం హాస్టల్ ఫీజులు భారంగా మారాయి. గ్రూప్స్ కోచింగ్‌తోపాటు హాస్టళ్లలో నెలవారీ అద్దె ఫీజును ఒక్కసారిగా పెంచడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన అభ్యర్థులు లబోదిబోమంటున్నారు. ఉదాహరణకు అశోక్‌నగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు రూ.1.80 లక్షలు తీసుకుంటున్నారు. మెయిన్స్‌కు రూ.50 నుంచి రూ.55 వేలు వసూలు చేస్తున్నాయి. అలాగే గ్రూప్-2 రెండు నెలల శిక్షణకు రూ.33 వేలు, మరో సెంటర్‌లో గ్రూప్-2కు రూ.19,500 తోపాటు రూ.3,510 జీఎస్‌టీని కూడా వసూలు చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. అయితే ఓ వైపు కోచింగ్ ఫీజును చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో హాస్టళ్ల నిర్వాహకులు సైతం సందట్లో సడేమియా అంటూ ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచి వసూలు చేస్తుండడంతో సతమతమవుతున్నారు. అశోక్‌నగర్, చిక్కడపల్లిలోని సాధారణ హాస్టళ్లలో గతంలో వసతితోపాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రివేళ భోజనానికి రూ.4వేలు తీసుకున్న నిర్వాహకులు ప్రస్తుతం రూ.6 నుంచి 8 వేలు తీసుకుంటున్నారు. ఒక గదిలో నలుగురు నుంచి ఐదుగురికి బెడ్ సౌకర్యం ఇస్తున్నా ఫీజు మాత్రం తగ్గించడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. ఏసీ, అటాచ్డ్ బాత్‌రూమ్‌లు కలిగి ఇద్దరు, ముగ్గురు ఉన్న గదులకు ఒక్కొక్కరికి రూ. 15 నుంచి రూ.18 వేలు వసూలు చేస్తున్నారు. కానరాని జీహెచ్ఎంసీ, ఫుడ్‌సేఫ్టీ అధికారులు. పోటీ పరీక్షల నేపథ్యంలో అశోక్‌నగర్, చిక్కడపల్లి, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్‌లోని హాస్టళ్లలో కొంతమంది నిర్వాహకులు దొడ్డుబియ్యం, నాసిరకం కూరగాయలతో భోజనం అందిస్తుండడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. నెలకు వేలల్లో ఫీజులు తీసుకుంటున్నా నిర్వహణ సరిగా ఉండడం లేదని వాపోతున్నారు. నగరంలోని ప్రైవేట్ హాస్టళ్ల నిర్వహణ తీరును తనిఖీ చేసే జీహెచ్ఎంసీ, ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఒక్కసారి కూడా వచ్చిన దాఖలాలు లేవని చెబుతున్నారు. దీంతో హాస్టల్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆప్‌కి బార్ కిసాన్ సర్కార్ అంటే..

# రైతుకు బేడీలు వేయడమా..!

**న్యాయమడిగినందుకు అన్నదాతకు సంకెళ్లా..?**
**ట్వీట్టర్ వేదికగా మండిపడ్డ వైఎస్ షర్మిల**



**హైదరాబాద్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):** ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ మార్పుపై ఆందోళన చేసిన యాదాద్రి జిల్లా రాయగిరి రైతులను పోలీసులు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకురావడంపై బుధవారం వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దొర పాలనలో న్యాయమడిగిన అన్నదాతకు తప్పని సంకెళ్లు అంటూ విరుచుకుపడ్డారు. ఆప్ కి బార్ కిసాన్ సర్కార్ అంటే ఇదేనా దొరగారు అంటూ ప్రశ్నించారు. నమ్ముకున్న భూమిని ఇచ్చేది లేదంటే బేడీలు వేయడమా మీరిచ్చే భరోసా అని వైఎస్సార్టీపీ అధినేత్రి నిలదీశారు. ట్వీట్టర్ వేదికగా స్పందిస్తూ మీ బందిపోట్లను ప్రశ్నిస్తే రైతు అని చూడకుండా జైలుకు పంపడమేనా మీ నినాదం, మద్దతు ధర అడిగితే సంకెళ్లు, పంట కొనండని అడిగితే సంకెళు ,,.. భూములు పోయాయని అడిగితే సంకెళ్లు.. భూములు ఇవ్వం అని చెప్పినా సంకెళ్లు.. ఆక్రందన, ఆవేదన, ఆందోళన ఏది చూపినా రైతుకు దొర ఇచ్చే గిఫ్ట్ సంకెళ్లు. కిసాన్ బరోసా అని, వచ్చేది రైతు ప్రభుత్వమని, చెప్పుకొనేందుకు సిగ్గుపడు దొర సిగ్గుపడు. మీది భరోసానిచ్చే సర్కార్ కాదు. రైతుకు బేడీలు వేసే సర్కార్. రైతును బర్బాద్ చేసే సర్కార్. రారాజును తీవ్రవాదిగా చూసే సర్కార్. రైతులను ఉగ్రవాదుల్లా చిత్రీకరించి సంకెళ్లు వేసిన కేసీఆర్ ఒక తాలిబాన అంటూ ఆగ్రహం వ్యక్తం వేశారు.

## ఐదేళ్ల బాలికపై హత్యాచారం

**తలపై రాయితో బాదిన దుండగుడు**

**తెలంగాణ బ్యూరో , జూన్ 14 (తీన్మార్ న్యూస్):** ఐదేళ్ల బాలికపై ఓ యువకుడు అత్యాచారయత్నం చేశాడు. గమనించిన స్థానికులు పట్టుకోబోగా పాపను చంపేస్తానని బెదిరించాడు. ఆపై ఓ బండరాయితో చిన్నారి తల, కన్నుపై భాగంలో గట్టిగా కొట్టాడు. ఈ ఘటనలో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నల్లకుంటలో మంగళవారం సాయంత్రం ఈ దారుణం జరిగింది. బాలిక తల్లి, పోలీసుల వివరాల ప్రకారం ఏపీలోని రాయలసీమకు చెందిన దంపతులకు ఇద్దరు అమ్మాయిలు, ఓ కుమారుడు ఉన్నారు. భర్త, మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని భార్యాపిల్లలను వదిలేసి వెళ్లిపోయాడు. దిక్కుతోచని స్థితిలో జీవనోపాధికోసం ఆమె తన ముగ్గురు పిల్లలను వెంటబెట్టుకొని హైదరాబాద్‌లోని కాచిగూడకు చేరుకుంది. అక్కడి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులను యాచిస్తూ వచ్చిన చిల్లర డబ్బులతో తన పిల్లలను పోషించుకుంటోంది. మంగళవారం ఉదయం 10 గంటలకు రైల్వే స్టేషన్‌లో ఉండగా పెద్ద కుమార్తె అయిన ఐదేళ్ల బాలిక మంచినీళ్లు తెచ్చేందుకు స్టేషన్‌లోని నల్లా వద్దకు బాటిల్ తీసుకుని వెళ్లింది. వెళ్లిన చిన్నారి అరగంట గడిచినా తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లి.. కుళాయి వద్దకు వెళ్లి చూడగా అక్కడ కుమార్తె కనిపించలేదు. పాపను ఓ యువకుడు ఎత్తుకొని వెళ్లాడం తాను చూశానంటూ ఆమెకు ఓ వ్యక్తి చెప్పడంతో వెంటనే కాచిగూడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ ఫుటేజీలు చూడగా బాలికను 25-30 ఏళ్ల యువకుడు ఎత్తుకొని పోతున్నట్లు కనిపించింది. పాపను ఆ యువకుడు నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న నాలుగో వీధికి తీసుకెళ్లి రెండు వాహనాల మధ్య ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. పాప బిగ్గరగా రోదించడంతో స్థానికులు గమనించి అతడిని పట్టుకునే ప్రయత్నం చేశారు. తనను పట్టుకుంటే పాపను చంపుతానని, ఓ బండ రాయితో చిన్నారి తల, ఎడమ కన్నుపై గట్టిగా కొట్టాడు. దీంతో పాపకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఘటనాస్థలికి వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పాపను చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేశారు.



# రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణి









- పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి
- అధికారులు, ప్రజాప్రతినిధులు, డాక్టర్లు, సిబ్బంది

**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రామన్న పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గనీ, హాస్పిటల్ జాయిన్ అయ్యి చికిత్స పొందుతున్న రోగులకు వారి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, వైస్ ఎంపీపీ నాగేటి ఉపేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, గాదె పారిజాత, ఎండి అమీర్, నాయకులు పున్న జగన్మోహన్, నీల దయాకర్, పోతరాజు సాయి, పొడిచెడు కిషన్, ఎండి ఇనాయత్, బొడ్డు అల్లయ్య, రామిని రమేష్, జాడ సంతోష్, ఎండి అస్లాంబిగ్, ఆముద లక్ష్మణ్, ఎండి నాజర్, బడుగు రఘు, లవణం రాము, మన్సూర్ అలీ, ఎండి అన్వర్, ఆవుల శ్రీధర్, బొడ్డు వెంకటేశం, పోతరాజు శంకరయ్య, జడ అమరేందర్ రెడ్డి, కల్లూరి నరేష్, శివరాత్రి కుమార్, బాసాని రాజు, చెరుకు ఉపేందర్, గాదె శ్రీకాంత్, గాదే రాము, మోటి మల్లేశం, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పట్టింపేది..!





- కోరం లేక మండల పరిషత్ సమావేశం వాయిదా
- ఫోన్లు చేసినా స్పందించని ఎంపీటీసీలు, సర్పంచులు

**పెబ్బేరు, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

పెబ్బేరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం కోరం లేక వాయిదా పడింది. రెండు గంటలు వేచి ఉన్నప్పటికీ సరిపడా సభ్యులు రాకపోవడంతో వాయిదా వేశారు. సభ్యలకు ఎంపీడీవో ఫోన్లు చేసినప్పటికీ స్పందన కానరాలేదు. మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేశారు. సమావేశం జరగదన్న సమాచారం ఉందో తెలియదుగానీ, అధికారులే తాపీగా 12 గంటలకు రావడం కనిపించింది. ఎంపీపీ ఆవుల శైలజ, వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి, జెడ్పిటిసి పద్మ,కో ఆప్షన్ సభ్యులు సత్తార్ మాత్రమే సమావేశానికి హాజరుకాగా, మిగతా సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. 12.15 గంటల సమయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సభ్యులకు ఫోన్ చేసి ఆహ్వానించడం కనిపించింది. అయినప్పటికీ సభ్యులు సమావేశానికి హాజరయ్యేందుకు విముఖత చూపించారు. మరో 15 నిముషాలు చూసి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ప్రకటించారు. సభ్యులు రాకపోవడానికి రాజకీయ కారణాలు ఉన్నట్లు తెలిసింది.

**సమస్యలు గాలికి..**

ప్రజా సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులే డుమ్మా కొడుతున్నారు. దీంతో ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తున్నారు. పలు శాఖలకు సంబంధించి సంక్షేమ పథకాలు, రైతులకు సంబంధించి పంట సాగుకు సమయాత్తమయ్యే అవకాశాలు, డెయిరీ, వైద్యారోగ్యశాఖ, వేసవి కారణంగా నీటి ఎద్దడి, తదితర సమస్యలపై క్షుణ్ణంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. చాలా శాఖలపై ప్రజాప్రతినిధులకు అనుభవం లేకపోవడంతో అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు. ప్రజాప్రతినిధులకు అన్ని శాఖలపై పట్టు ఉంటేనే సుదీర్ఘంగా చర్చలు జరుగుతాయి. ప్రస్తుతం అలాంటి పరిస్థితి మండల సర్వసభ్య సమావేశంలో లేకుండా పోయింది.

## బీసీ కులాల ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం తగదు

- బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

**రాజాపేట, జూన్14(తీన్మార్ న్యూస్):**

కులవృత్తుల మీద ఆధారపడ్డ బీసీ కుల వృత్తులకు చెందిన వారికి కుటుంబానికి లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో రెవెన్యూ అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బుధవారం మండల స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి, తహసిల్దార్ పొదిల్ల రవికుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంబంధిత పత్రాలు సకాలంలో అందించకపోతే సహించేది లేదన్నారు. ధ్రువీకరణ పత్రాల కోసం రెవిన్యూ కార్యాలయానికి వచ్చే వారికి అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పడం తగదన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలు అందించి బీసీ కుల వృత్తులను ఆదుకుంటామని ఆర్భాటంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాలన్నారు. కార్పొరేషన్ రుణాల పేరిట బీసీ కుల వృత్తుల వారిని ఈ విధమైన ఇబ్బందులకు గురి చేస్తే రాబోయే కాలంలో బీసీల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. దళిత బందు తరహాలో బీసీ బందు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రుణాల కోసం విధించిన జూన్ 20 గడువును మరో 15 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. బిసి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ నాయకులు ఇంజ మహేష్, బీసీ సంక్షేమ సంఘం నేతలు యాదగిరి, జానకి రాములు, వెంకటేష్, సుధాకర్, రాజేష్, నాగరాజు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఏఎన్ఎం గా ఎండీ గౌస్య బేగం ఎంపిక

- రామన్నపేట మండలం, మునిపంపుల పిహెచ్ సి లో విధుల నిర్వహణ
- పలువురు ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు చీరల పంపిణీ
- అవార్డులు, చీరల ప్రదానం చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

నకిరేకల్ నియోజకవర్గం, రామన్నపేట మండలంలోని మునిపంపుల పీహెచ్ సి లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎం ఎండీ గౌస్య బేగం ఉత్తమ ఏఎన్ఎం అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవ వేడుకలను నియోజకవర్గంలోనీ చిట్యాల పట్టణం భువనగిరి రోడ్డులో గల శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరయి అవార్డు ప్రదానం చేశారు. అదేవిధంగా మండలంలో పని చేస్తున్న పలువురు ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు చీరల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్ అశ్విన్, ఎమ్మార్వో వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచ్ లు కడమంచి సంధ్య స్వామి, ముత్యాల సుజాత రవి, రేఖ యాదయ్య, పలువురు ఎంపీటీసీ లు, డాక్టర్ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణిని తొలగించి రైతులకు మేలు చేయండి



**దామరచర్ల, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

ధరణి పోర్టల్ లోని సమస్యలతో రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ధనావత్ సిద్దు నాయక్ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గణేష్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లోని సాంకేతిక సమస్యల లోపం వలన రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వేల ఎకరాల పోడు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అలాగే నిలిచిపోయిందని అన్నారు. గతంలో ఉన్న పట్టా భూములు కూడా ధరణిలో నమోదు కావడం లేదని తప్పుగా ముద్రించబడిన పేర్లను సరి చేసుకునే యాప్ లేదని ఇటువంటి ధరణి పోర్టల్ యాప్ ద్వారా రైతులకి నష్టమే గాని ఎలాంటి లాభం లేదని ఇలాంటి నిరుపయోగమైన ధరణి యాప్ ని తీసివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్ శ్రీను నాయక్, గడ్డం నాగరాజు, పవన్ నాయక్, చందు నాయక్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

- పాల్గొన్న మల్రె నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం పరిధిలోని ఆంబోత్ తండా లో బుధవారం జరిగిన బొడ్రాయి (నాభిశీల) ప్రతిష్ట మహోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మల్రె నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. అంబోత్ తండ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మల్రె నిరంజన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కొరకు తన వంతుగా 51 వేల రూపాయలను మల్రె నిరంజన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్రె నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతు గ్రామ దేవత చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రఘునాయక్, ఎంపీటీసీ రాందాస్ నాయక్, నాయకులు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఎంఎన్ఆర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కసారం ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు హరినాయక్, కుమార్ నాయక్, ధనరాజు, శ్రీధర్ రెడ్డి, వంశీ నాయక్, శ్రీశైలం యాదవ్, తండా పెద్దలు, యువకులు, బంధుమిత్రులు, తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గ్రామ దేవతల ఆలయాలకు శంకుస్థాపన

- పూలపల్లి వెంకటేష్ యాదవ్



**తుర్కపల్లి, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

గోపాలపురం గ్రామంలో నాలుగు గ్రామ దేవత ఆలయలకు శంకుస్థాపన చేసిన మండల టిఆర్ఎస్ నాయకులు పూలపల్లి వెంకటేష్ యాదవ్ తాతల తండ్రుల నాటి నుండి నిర్మాణం కానీ పోచమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, ఎస్సి వాడాలో పోచమ్మ ఆలయాలకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సొంత నిధుల తో నాలుగు ఆలయాలు నిర్మాణం చేస్తున్నట్లు పూలపల్లి వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిక్కుల ఆంజనేయులు, నారం పెద్దలు, పూలపల్లి రాధాకృష్ణ, శ్రావణ్ కుమార్, రొయ్యల రమేష్, పూజారి వెంకటయ్య, మల్లమైన సత్తయ్య, ఓజాలు, శివసత్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆర్థిక సహాయం



**ఇబ్రహీంపట్నం, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో మంచాల్ మండలం, బండలేమూర్ గ్రామానికి చెందిన పాతులోత్ నాను మంగమ్మ దంపతుల ద్వితీయ పుత్రిక అయినా పాతులోత్ రాణి వివాహానికి బండలేమర్ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. తమ కూతురి వివాహానికి పదివేల రూపాయలు సహాయం చేసినందుకు గ్రామ సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మరెన్నో వివాహాలకు సహాయం చేసే విధంగా గ్రామ సర్పంచ్ భగవంతుడు ఎల్లవేళలా తోడుగా ఉండాలని, ఇప్పటివరకు ఏ గ్రామ సర్పంచ్, ఒక ఆడపడుచు ఇంటికి వచ్చి వారి వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం అనేది జరగలేదు, అయినప్పటికీ బండలేమర్ గ్రామ సర్పంచ్ ప్రతి ఆడపడుచు ఇంటికి వెళ్లి వారి వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం అనేది చాలా సంతోషంగా ఉంది ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్నందుకు వారి కుటుంబానికి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామనీ మంగమ్మ దంపతులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, వార్డు నెంబర్ జనార్ధన్, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ డాక్టర్ ఈశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ డైరెక్టర్ నాతి చంద్రయ్య, ఎస్టీ సెల్ కాంగ్రెస్ యంగ్ డైనమిక్ లీడర్ పాతులోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.శంకర్, కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉదవత్ దేవీలాల్, తదితరులు పాల్గొన్నారు.

## మాల్ యువకుడి అవయవదానం

- ఐదుగురికి పునర్జన్మ



**యాచారం, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

బ్రెయిన్ డెడ్ తొ మృతి చెందిన యాచారం మండలం, మాల్ కి చెందిన యువకుడి అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడంతో ఐధుగురి వ్యక్తులకు పునర్జన్మ లభించింది. దేశవ్యాప్తంగా ఇటీవల పెద్ద నగరాలలోనే కాకుండా, చిన్న గ్రామాలలో సైతం అవయవదానంపై అవగాహన పెరిగింది. మనిషి మృతి చెందిన తర్వాత మట్టిలో కలిసిపోవడం కంటే అవయవదానం ద్వారా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపి సజీవంగా వారికి సాయం చేయడం ఉత్తమోత్తమమైనది. జూలై 10 న ఉదయం 4 గంటల ప్రాంతం లో తన ద్విచక్ర వాహనం పై వెళుతుంటే జరిగిన రోడ్డు ప్రమాదంలో వస్కుల శ్రవణ్ కుమార్ (21)కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ఆరోగ్యం విషమించడంతో 12న బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. దీంతో జీవన్ దాన్ సభ్యులు కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. వారు అంగీకరించడంతో కిడ్నీ లు, ఊపిరితిత్తులు, కాలేయం, దానం చేశారు. ఈ అవయవాలను అవసరమైన వారికి అమర్చడంతో ఐధుగురికి రోగులకు ప్రాణదానం చేసినట్టయింది.

# ప్రజారోగ్యంలో విప్లవాత్మకమైన మార్పులు







- యూరప్,అమెరికాలను మైమరిపిస్తున్న వైనం
- ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ముఖ్యం
- మెడికల్ కళాశాలల ఏర్పాటు సంచాలనాత్మకమే
- పేదోడి చెంతకు కార్పొరేట్ వైద్యం
- కొత్తపుంతలు తొక్కుతున్న వైద్యరంగం
- కేసీఆర్ కిట్,కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ లు
- కంటి చూపునిస్తున్న కంటి వెలుగు
- ఆరోగ్య మహిళ పథకంలో 57 రకాల పరీక్షలు
- ప్రసూతీ లకై సర్కార్ దవాఖానలకు పరుగులు
- సహజ ప్రసవాలకు ప్రాముఖ్యత నిస్తున్న వైద్యులు
- తగ్గిన మాతా, శిశు మరణాలు
- ప్రభుత్వఆసుపత్రులలో ఔట్ పేషంట్ల రద్దీ
- డాయాగ్నిస్టిక్ హబ్ గా తెలంగాణా
- కోవిడ్ సమయంలో వైద్య రంగం సేవలు వేలకట్టలేనివి
- కెసిఆర్ కిట్ అమలులో ఆశా వర్కర్ల పాత్ర అమోఘం
- మంత్రి జగదీష్ రెడ్డి
- సూర్యాపేటలో ఘనంగా రాష్ట్రవతరుణ దినోత్సవ దశాబ్ది వేడుకలు
- మెడికల్ కళాశాల ప్రాంగణంలో వైద్య ఆరోగ్య దినోత్సవం సంబురాలు
- ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

ప్రజారోగ్యంలో విప్లవాత్మక మైన మార్పులు సంభవించాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. యూరప్, అమెరికా వంటి అగ్ర రాజ్యాలను మరిపించే స్థాయికి తెలంగాణా వైద్య రంగం చేరుకుందని ఆయన వెల్లడించారు. ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ముఖ్యం అని ఆయన చెప్పారు. జిల్లాల పునర్విభజనతో ఏర్పడ్డ ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో బాగంగా బుధవారం సూర్యపేట మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఆరోగ్యశాఖా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. డియంహెచ్ఓ కోటాచలం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం చేరిందన్నారు. తెలంగాణా వస్తే ఏమొచ్చింది అని ఆడిగేటోడికి ఇదే సరైన సమదనమన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు వైద్య రంగంలో సంచలనం సృష్టించాయన్నారు. అటువంటి మెడికల్ కళాశాలల ఏర్పాటుతో ఒక్క సూర్యాపేటలోనే 2014 కు పూర్వం 100 పథకలు ఉండగా అవి ఇప్పుడు 450 కు పెరిగాయన్నారు. అప్పుడు ఐ సి యు అంటేనే అర్థం తెలియని ప్రజలకు ఇప్పుడు ఏకంగా 50 పడకలు ఏర్పాటు అయ్యాయని ఆయన వివరించారు. 2014 కు పూర్వం కేవలం 95 జెనరల్ బెడ్స్ ఉండగా అవి ఇప్పుడు 350 కి చేరదం వైద్యరంగంలో మార్పుకు సూచి అని ఆయన చెప్పారు. అత్యవసర విభాగం అనేది 2014 కు పూర్వం లేనే లేదని ఇప్పుడు ఒక్క సూర్యాపేట ఆసుపత్రిలో 10 బెడ్స్ ఏర్పాటు చెయ్యగా అప్పట్లో లేని ఎస్ఎన్సియు బెడ్స్ 20,యం సి హెచ్ బెడ్స్ 50 తో పాటు రెండు అంటే రెండే ఉన్న ఆపరేషన్ ధియేటర్లను 9 కి పెంచడం అంటే అత్యవసర చికిత్సల కోసం వైద్య రంగంలో వచ్చిన మార్పు కాదా అని ఆయన పేర్కొన్నారు. అదే విదంగా ఔట్ పేషంట్ల సంఖ్యను అప్పటికి ఇప్పటికి మారిన గణాంక వివరాలను ఆయన వెల్లడించారు. 2014 కు పూర్వం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి నెలకు 3,150 మంది పేషేంట్లు మాత్రమే నమోదు కాగా ఇప్పుడు ఆ సంఖ్య నెలకు 27,720 గా నమోదు అవుతుందిఅంటే సర్కార్ ఆసుపత్రిలపై ప్రజలకు పెరిగిన విశ్వసనీయతకు అద్దం పడుతుందన్నారు. అప్పట్లో నెలకు 50 మాత్రమే ఆపరేషన్లు జరుగుతుండగా ఇప్పుడు ఏకంగా 450 కి పెరగడం అంటేనే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో వైద్య రంగం సామాన్యుడికి చెంతకు ఏ రకంగా చేరిందన్నది ఊహించు కోవచ్చు అన్నారు. ఇక అప్పట్లో విధి లేక ప్రవేయిట్ ఆసుపత్రికి పోలేక సర్కార్ దవాఖానలకు ప్రసూతి కోసం వస్తుండగా ప్రస్తుతం గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ అసుపత్రుల ముందు బారులు కడుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రము ఏర్పడ్డాకా తొమ్ముడి అంటే తొమ్మిది సంవత్సరాల వ్యవధిలో వైద్య రంగం కొత్త పుంతలు తొక్కుతుంది అనడానికి దేశంలో ఎక్కడా లేని విదంగా కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళా పథకంలో 57 రకాల పరీక్షలు, కేసీఆర్ బి పి %అ%షుగర్ కిట్లు, పల్లె దవాఖాన, బస్తి దవాఖానలు, వయో వృద్ధుల ఆశ్రమాలు దర్పణం పడుతుండగా భోదకాలు సోకిన వారికి ఫించన్ పథకం ప్రవేశ పెట్టడం నిలువెత్తు నిదర్శనాలు అన్నారు. అందుకే తెలంగాణా అమలు పరుస్తుంది దేశం ఆచరిస్తుంది అనడానికి తొమ్మిది ఏళ్లలో వైద్య రంగంలో సంభవించిన మార్పులే తార్కాణమన్నారు. అందుకు తెలంగాణా డయాగ్నిస్టి హబ్ ను సూర్యాపేట లో ప్రారంభించుకోవడం ముదాహమన్నారు. వైద్యకళాశాల ఏర్పాటు తో వైద్య రంగంలో మార్పులే కాదు గణనీయంగా వైద్యులు సిబ్బంది పెరిగిన విషయాన్ని విస్మరించ రదన్నారు. 60 ఏళ్లలో మూడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తే 9 ఏళ్లలో 21 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన రికార్డ్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సొంతం అని ఆయన కొనియాడారు. తద్వారా ఉపాధి ఉద్యగవకాశాలు పెరిగాయాన్నారు. ఏక కాలంలో 1061 మందిని అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్ మెంట్ జరగడం వైద్య చరిత్రలోనే సరికొత్త రికార్డ్ గా ఆయన అభివర్ణించారు. అవే మార్పులతో బస్తి నుండి పట్నం దాకా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు ఇతరత్రా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో మాతా, శిశు మరణాలుగణనీయంగా పడిపోవడం పెద్ద మార్పుగా ఆయన చెప్పారు. కోవిడ్ సమయంలో వైద్యరంగం అందించిన సేవలు అందులో సూర్యాపేట సిబ్బంది అందించిన సహకారాన్ని ఆయన ప్రశంసించారు. కేసీఆర్ కిట్ అమలులో ఆశా వర్కర్ల పాత్ర ఆమోఘంగా ఆయన చెప్పారు. యింకా ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కిశోర్, జడ్పి వైస్ చైర్మన్ వెంకట నారాయణ గౌడ్, జడ్పిటిసి లు బిక్షం, అనిత యంపిపి రవీందర్ రెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓ హర్షవర్ధన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, సూపరెండేంట్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ యాపిల్ అవార్డుపై ప్రభుత్వ విప్ గొంగిడి సునిత హర్షం

**యాదగిరిగుట్ట, జూన్ 14(తీన్మార్ న్యూస్):**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మించిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి లండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ఇంటర్నేషనల్ బ్యూటీఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ క్షేత్రమైన యాదాద్రీశుడి ప్రధానాలయాన్ని ఆరేళ్ళ పాటు స్వయంగా పరిశీలించి అద్భుత నిర్మాణం చేశారు. ఇప్పుడు ఈ క్షేత్రాన్ని ప్రపంచ దేశాల్లోని భక్తులు వచ్చి చూసిన తరువాత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా ఈ గ్రీన్ అవార్డును యాదాద్రి క్షేత్రం దక్కించుకోవడంతో మరింత ఖ్యాతి పెరిగింది. నిత్యం తెలంగాణాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు, ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా, ఇటలీ, మలేషియా వంటి దేశాలకు చెందిన భక్తులు సైతం అధికంగా దర్శించుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి ఆలయాన్ని పునః నిర్మాణం చేసినందుకు భక్తులు సంతోష పడ్డారు. ఇప్పుడు గ్రీన్ యాపిల్ అవార్డు రావడం పట్ల మరింత ఆనందాన్ని పొందుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడ ఏ దేవాలయానికి ఈ అవార్డు రాలేదు. కానీ యాదాద్రి ఆలయానికి రావడం గొప్ప విషయం. యాదాద్రీశుడి ఆలయ అభివృద్ధిలో నాతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు సైతం భాగస్వాములు కావడం అదృష్టవంతులుగా భావిస్తున్నా. స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయి. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనం ఈ అవార్డులే సాక్ష్యం అన్నారు.

## రాజపేట మండలంలో కాల్వల నిర్మాణానికి రూ.12.5 కోట్లు మంజూరు

- 6500 ఎకరాలకు ఆగస్టులో సాగునీరు
- గోదావరి జలాలతో ఎనిమిది చెరువులకు నీటి సరఫరా
- తీరనున్న రాజపేట రైతుల కష్టాలు, నెరవేరనున్న రాజాపేట వాసుల చిరకాల స్వప్నం
- మీడియాతో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**రాజాపేట, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

రాజపేట మండలానికి గోదావరి సాగునీరు జలాలు ఆగస్టు మొదటి మాసంలో రానున్నాయి. దీంతో మండలంలోని ఎనిమిది చెరువులు నిండనున్నాయి. 6500 ఎకరాల వరకు సాగునీరు రానుంది. 12.5 కోట్ల రూపాయలు నిధులు మంజూరి అయ్యాయి. 132 మంది రైతుల నుండి భూసేకరణ చేసాం. రైతులు, మండల ప్రజల చిరకాల స్వప్నం త్వరలో నెరవేరనుంది. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు బుధవారం రాజపేట మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 500 అడుగుల లోతుకుపైగా భోగారబజాలాలు ఉండగా 6 అడుగుల లోతుకు జరిగాయని అధికారుల సర్వేలో తేలిందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 15వ ప్యాకేజీ నుండి రాజపేట మండలానికి చెరువులు కుంటలు సాగునీరు రానిందని చెప్పారు గండమల్ల చెరువు నుండి కురారం వరకు 19.5 కిలోమీటర్లు కాల్వలు అవుతున్నారని కొండేటి చెరువు వరకు పూర్తయింద న్నారు దీంతో గంధమల్ల, నరసాపురం, మల్ల గూడెం, పాముకుంట, జాల, కుర్రారం పరిధిలోని ఎనిమిది చెరువులకు నీరు రానుందన్నారు. 132 మంది రైతుల నుండి భూసేకరణ జరగగా 12.5 కోట్ల రూపాయలు మంజూరి అయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సమస్య తీసుకు వెళ్లిన వెంటనే పరిష్కారం కోసం విధులు మంజూరు చేశారని రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ముఖ్యమంత్రి చేసినట్లు కొంగేడు సొంత చెప్పారు. ఆలేరు నియోజకవర్గం లోనిపల్లి మండలాలకు 14,15,16 ప్యాకేజీల ద్వారా సాగునీరు రానుందని వివరించారు. దీంతో మరింత సేద్యం పెరగనుందని చెప్పారు దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఉందని అందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కి రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగర్తి రాజిరెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వనవాసి కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో.. గుత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ




- గిరిజనులకు ఆరోగ్య సూచనలు చేసిన ప్రముఖ్ ఆకుల సాంబయ్య

**వెంకటాపూర్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

వనవాసీ కళ్యాణ్ పరిషత్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల పరిధిలోని నందిపాడు గిరిజనలకు దుప్పట్లును, దోమ తెరలను 50 మంది కుటుంబాలకి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనవసి కళ్యాణ పరిషత్ తాడ్వాయి నిలయ ప్రముఖ్ ఆకుల సాంబయ్య మాట్లాడుతూ గిరి పుత్రులకు వచ్చేది వర్షాకాలం కాబట్టి నివసించే ఇండ్ల చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని దోమలతో వచ్చు వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని దోమతెరలు వాడాలని వారిని కోరారు. వనవాసీ కళ్యాణ పరిషత్ చేయు ప్రకల్పనలు గిరిజనుల విద్యా, వైద్య కనుమరుగు అవుతున్న గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను తరువాతి తరాలకి అందించటంలో తోడ్పడుతుందనితెలియజేశారు. ఈ ఆశ్రమంలో కోయ, గుత్తి కోయ నాయకపోడు, చెంచు కులాల వారు విద్యచదువుకునే విద్యార్థులకు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత భోజనం మరియు ఇతర వస్తువులతో కూడిన హాస్టల్ వసతి నిర్వహిస్తున్నట్లు, ఈ కులాలకు చెందినవారు హాస్టల్ లో ప్రవేశాలు కోరుతున్నామని వారు తెలిపారు.

## స్కావెంజర్స్‌ను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలి

- ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్

**పరకాల, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో గతంలో పనిచేసిన టువంటి స్కావెంజర్స్ ని యదావిధిగా విధుల్లోకి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ స్కావెంజర్స్ లేకపోవడం వలన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రంగా లేవన్నారు ఉపాధ్యాయులే విద్యార్థులు తమ రూములను శుభ్రం చేసుకుంటున్నారు అన్నారు దీనివలన ఉపాధ్యాయులు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల మీద దొరల పాలనను కొనసాగిస్తుంది అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక సదుపాలు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రధాన సమస్యలు త్రాగునీరు వాష్రూమ్స్ మరుగు దొడ్లు వంట రూమ్ లు ఫ్యాన్సు లైట్స్ సరిపడ తరగతి గదులు లేకపోవడం ఇలాంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కొన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ టై బెల్ట్ షూస్ ఇంకా రాలేదు అన్నారు. ఈ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు అలాగే స్కావెంజర్స్ ను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలి అన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలు తీవ్రం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షులు ఎండి అక్రమ్ మంద రాజ్ కుమార్ జాన్ పాల్ అరవింద్ శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వైద్యుల సేవలు మరువలేనివి





















- **వైద్య సేవలు అందించడంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమ స్థానం**
- **ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**
- **నియోజకవర్గం వ్యాప్తంగా పలువురికి అవార్డులు, ప్రశంస పత్రాలు అందజేత**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. చిట్యాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో నల్లగొండ జిల్లా డిఐఓ డా.మహమ్మద్ అబ్దుల్ జమీర్ అధ్యక్షతన నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ వైద్య సేవలు అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 9సం.లు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి వెళ్తున్న సందర్భంగా ఈ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలలో గాని, ఏరియా ఆసుపత్రులు, హెల్త్ సెంటర్ల లో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఇంతక ముందు డెలవరీ లు కావచ్చు, మామూలు జ్వరాలు కావచ్చు వస్తె ప్రభుత్వ హాస్పటల్ కి పోవాలంటే ఆలోచించే వారు అని, తెలంగాణ ఏర్పడక ముందు ప్రభుత్వ ఆసుపత్రులకు పోవాలంటే ప్రజలు భయపడే వారనీ గతంలో చూస్తే గ్రామాలలో మలేరియా, డెంగ్యూ వివిధ రకాల వ్యాధులతో ఎంతోమంది చనిపోయే వారిని కానీ తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణాల రేటును మొత్తం తగ్గించారని, ఆ విధంగా వైద్య రంగాన్ని పటిష్టం చేశారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత లోని లోపాలను గత ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోలేదని కానీ ఈరోజు పరిశుభ్రత, వైద్య సేవలు అందించడంలో దేశంలోనే తెలంగాణ ముందరి స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నారని ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుకి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కరోనా సమయంలో వైద్యులు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు చేసిన కృషి చాలా గొప్పదని అన్నారు. గత కొద్ది కాలం నుండి మీ పని భారం ఏ రకంగా పెరిగిన పద్ధతిలోనే వేతనాలు కూడా పెంచే కార్యక్రమం కచ్చితంగా మనందరి గౌరవం కాపాడే పద్ధతి మన ముఖ్యమంత్రి చేయబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. మీరు చేసిన సేవలు గణనీయమని మనమందరం గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారమని, పేదరికం నుండి వచ్చినటువంటి వారిమని మనందరికి తెలుసు కాబట్టి ఆ పద్ధతిలో గతాన్ని గుర్తించినట్టే ఆ పేషెంట్ కు ఉన్నదానికంటే మనం ఆ రోగం పోవాలంటే పలకరింపు అనే విధానంతోటే తొందరగా నయం అవుతుందని ఆ పలకరింపు మనం చేసుకునే రిసీవింగ్ ఆ పద్ధతిని ఉండే విధంగా మీ సేవలు ఉండాలని తెలియజేశారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ లను బస్తీ దవాఖానాలని విస్తృతం చేసి అభివృద్ధి చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ఉన్నదని అన్నారు. నియోజకవర్గానికి 26 హెల్త్ సెంటర్లను మంజూరు చేయించుకున్నామని అన్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న ఉత్తమ వైద్యులు, ఉత్తమ ఎఎన్ఎం లు, ఉత్తమ ఆశా వర్కర్ల కి ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, జెడ్పీటీసీ సుంకరి దనమ్మ యాదగిరి గౌడ్, రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, నార్కట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, రామన్నపేట సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి, చిట్యాల మండల ఎంపిడిఓ లాజర్, రామన్నపేట మండల ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, రామన్నపేట తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కేతేపల్లి జెడ్పీటీసీ స్వర్ణలత, మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో రాగ్యా నాయక్, నకిరేకల్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డా.శిరీష, రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.వీరన్న, యాదాద్రి భువనగిరి జిల్లా డిఐఓ డా. పరిపూర్ణాచారి ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, వైద్యాధికారులు డా. గట్టు కిరణ్ కుమార్, డా.అశ్విన్ కుమార్, డా.సత్య ప్రకాష్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కళాశాలల వసతిగృహాలకు ఆన్ లైన్ పద్ధతిలో ప్రవేశాలు

- **పద్ధతిని వెనక్కి తీసుకోవాలి**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 14(తీన్మార్ న్యూస్):**

ఆన్లైన్ పద్ధతిలో అడ్మిషన్ తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఈదయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుండి బీసీ కళాశాల వసతిగృహాలలో ప్రవేశాలకు ఆన్ లైన్ పద్ధతిలో ఆప్లై చేసుకోవాలని బిసి శాఖ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ప్రభుత్వాని డిమాండ్ చేస్తుందని ఒక విద్యార్థి ఆన్లైన్ లో హాస్టల్స్ సీటు కోసం దరఖాస్తు చేసుకొన్న తర్వాత విద్యార్థి 03 హాస్టల్స్ ఆప్షన్లు ఇవ్వాలని ఎక్కడ సీటు వస్తే అక్కడ చేరాలని నిబంధన పెట్టారని దీని వల్లన హాస్టల్స్ చేరే పరిస్థితి ఉండదని అన్నారు. కేవలం 03 హాస్టల్స్ ఎంచుకోవడానికి విద్యా కేంద్రాలలో మాత్రమే ఉన్నాయని గ్రామీణ ప్రాంతాల్లో ఇవి లేవని విద్యార్థులు చేరే అవకాశం లేదని అన్నారు. ఆన్ లైన్ ద్వారా అడ్మిషన్లు చేయడం అంటే హాస్టల్స్ ఎత్తివేయాలని కుట్ర చేయడమే అన్నారు. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. బిసి విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు పిలుపునిస్తామని తెలిపారు. అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్, సౌకర్యాలు లేని హాస్టల్స్ నాణ్యమైన భోజనం అందించకుండా హాస్టల్స్ ఎత్తివేసే కుట్ర చేస్తుందని అన్నారు. గతంలో లాగానే హాస్టల్స్ అడ్మిషన్లు చేయాలని ఈ ఆన్లైన్ విధానం వల్ల 250 రూపాయలు విద్యార్థులు అధనపు భారమని కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్, వినోద్ సాత్విక్, తరుణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**ములుగు, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

నూతన వధూవరులను సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ బుధవారం ఆశీర్వదించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చెందిన రత్న నీల మొగిలి దంపతుల కుమారుడు నిఖిల్ వైష్ణవి (వివాహ) రిసెప్షన్ కు హాజరైన తస్లీమా వధూవరులకు నూతన వస్త్రాలు అందించి వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యులి

**ఏటూరునాగారం, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల రమేష్- రాణి ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు, ములుగు మండల అధ్యక్షులు అజ్మీరా దేవిసింగ్, మంగపేట మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, ఏటూరునాగారం మండల అధ్యక్షులు అల్లంల చంటి యాదవ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# వైద్య రంగంలో తెలంగాణ అగ్రగామి

- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
- గర్భిణులకు కేసీఆర్ పౌష్టికాహార కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా వైద్యారోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి రామ్లీలా ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఆశా వర్కర్, ఏఎన్ఎం, స్టాఫ్‌నర్స్, టెక్నీషియన్ సహా ఉత్తమ డాక్టర్లను సన్మానించి, పురస్కారాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల, కేసీఆర్ పౌష్టికాహార కిట్‌ల, కెసిఆర్ కిట్ లను ఎమ్మెల్యే కందాళ అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వనప్పటికీ ఆరోగ్య తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ , ఎంపీపీలు భానోత్ శ్రీనివాస్ నాయక్ , బెల్లం ఉమా, జడ్పిటిసి యండవల్లి వర ప్రసాద్ , వైద్య అధికారులు , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కిసాన్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక



**కూసుమంచి, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

కిసాన్ కాంగ్రెస్ మండల నూతన కమిటీని జిల్లా కమిటీ నియామకం చేసింది. ఈ మేరకు సీఎల్పీనేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ నూతన కమిటీ బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ హట్యతండాకు చెందిన బాదావత్ నరేష్ ను నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా పెరికసింగారం గ్రామానికి చెందిన బుస్సా మాదవ్ రెడ్డి, కూసుమంచి గ్రామానికి చెందిన గుండా భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా లింగరంతండా పంచాయతీ శివారు లచ్చునాయక్, మండల కార్యదర్శిగా కొత్తూరు గ్రామానికి చెందిన లోడిగ వెంకటరమణలను నియామకం చేశారు. ఈ సందర్భంగా వారికి కూసుమంచి మండల కేంద్రంలోని మిని గాంధీభవన్ లో నియామక పత్రాలను జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మొక్కాశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పని చేసే ప్రతి ఒక్కరికి పదవులు వర్తిస్తాయన్నారు. రాష్ట్రంలో రైతుల పట్ల, రైతు వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రైతు సమస్యలను తెలుసుకుని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ పనిచేయాలని కోరారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో కిసాన్ కాంగ్రెస్ కమిటీలను నియమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ.హాఫీజుద్దీన్ మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యులందరికి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తమ వంతుగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పనిచేయాలని డిమాండ్ చేశారు. మాపై నమ్మకముంచి మాకు పదవులిచ్చిన సీఎల్పీనేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్, మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం పెట్టి పదవులను ఇచ్చినందుకు ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్, ఎండీ. ఖలీమ్, బెల్లంకొండ కిరణ్ కుమార్, మూడుముంతల గంగరాజుయాదవ్, వడ్తియా సైదులునాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, రాంరెడ్డి, పాపారావు తదితరులు హాజరైయ్యారు.

# మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి భవనాలు కేటాయించాలి

**మక్తల్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

మక్తల్ లో గత సంవత్సరం ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కు సొంత భవనాలు నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఇప్పటివరకు ఎటువంటి భవనాలను కేటాయించలేదు. అయితే గత సంవత్సరంలో అన్ని తరగతులు నిర్వహిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఈ సంవత్సరం దోస్తులు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వెబ్ ఆప్షన్ వస్తున్నది అయితే మక్తల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వెబ్ ఆప్షన్ చేసుకున్నారు అలా చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఈ నెల 16వ తారీకు సీట్ అలాట్మెంట్లు ఉంటుంది అయితే విద్యార్థులు ఎక్కడ వచ్చి సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలో ఏ బిల్డింగ్ దగ్గరికి వెళ్ళాలో అనే అయోమయంలో విద్యార్థులు ఉన్నారు కనీసం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉందని ఒక బోర్డు కూడా ఎక్కడ పెట్టలేదు కాబట్టి పాలకులు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మక్తల్ డిగ్రీ కాలేజీకి భవనాలు కేటాయించి అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య జిల్లా సహాయ కార్యదర్శి బాలు జిల్లా నాయకులు అజయ్ సాయికుమార్ రాము, మనూష తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు సిద్ధమంటున్న పార్టీలు

**విజయవాడ , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

ఏపీ రాజకీయాలలో కీలక ఘట్టం ప్రారంభమైంది. ఒకరకంగా చెప్పాలంటే ఈ ఘట్టం వచ్చే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల ప్రచార ప ర్వానికి పరోక్షంగా శ్రీకారం చుట్టపోతోందని చెప్పాలి. ఎన్నికలు ఇం కా సుదూరంలో ఉండగానే వారాహి విజయ యాత్ర పేరిట జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ ప్రచార పర్వానికి శ్రీకారం చుడుతున్నారు. నిజానికి అసెంబ్లీ సమావేశాలకు దూరమైన తర్వాత తెలుగుదేశం పార్టీ కీలక నేత నారా లోకేష్ ప్రజల్లో మమేకం అవ్వడమే మార్గమని భావిం చారు. దానికి అనుగుణంగా జనవరి చివరి వారంలో సుదీర్ఘ పాదయా త్రకు శ్రీకారం చుట్టారు. గత ఐదు నెలలుగా నారా లోకేష్ పాదయాత్ర రాయలసీమ ప్రాంతంలో కొనసాగి తాజాగా దక్షిణ కోస్తాలోని నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది. దాదాపు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 175 ని యోజకవర్గాల్లో తన పాదం మోపేలా లోకేష్ పాదయాత్ర రోడ్డు మ్యాప్ రెడీ చేసుకుని మరీ ప్రారంభించారు. అలా దాదాపు 5 నెలలపాటు రాయలసీమలోని ప్రతి మండలాన్ని స్పృశించారు నారా లోకేష్ అదొక వైపు కొనసాగుతుండగానే వివిధ సందర్భాలు పలు అంశాలు తెరమీ దికి వచ్చినప్పుడు ఒకవైపు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఇంకొక వైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జిల్లాల్లో పర్యటిస్తూనే ఉన్నారు ఇప్పటిదాకా ఒక ఎత్తు ఇకపై మరొక ఎత్తు అన్న విధంగా ఇప్పుడు జనసేన అధినేత వారాహి విజయ యాత్రకు పూనుకున్నారు. విడతల వారీగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కవర్ చేసేలా పవన్ కళ్యాణ్ రోడ్ మ్యాప్ రెడీ అయినట్టు జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అంటే నిర్ణీత సమయం ప్రకారం ఎన్నికలు జరిగితే అసెంబ్లీ ఎలక్షన్స్‌కి ఇంకా పది నెలల గడువుంది. ఒకవేళ కొంతమంది ఊహిస్తున్నట్లు 2023 ఏడాది చివరిలో జరగబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు వస్తే దానికి అనుగుణంగా ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టించే రకంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు గా కనిపిస్తుంది.అత్యంత పటిష్టంగా రూపొందించిన బుల్డోజర్ లాంటి వారాహి వాహనానికి తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు జనసేనాని. వారాహి విజయ యాత్ర ప్రారంభానికి ముందు అమరావతి పరిధిలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో రెండు రోజులపాటు యజ్ఞ యాగాదు లను కూడా పవన్ కళ్యాణ్ నిర్వహించడం విశేషం. మునుముందు ఎలాంటి అవరోధాలు లేకుండా ఒకవైపు తన విశ్వాసాల మేరకు యజ్ఞాలు నిర్వహిస్తూనే.. ఇంకొక వైపు పార్టీలో ఉన్న అనుభజ్ఞుల మేర కు వ్యూహాత్మకంగా యాత్ర రోడ్ మ్యాప్ రెడీ చేసుకున్నారు. పవన్ క ళ్యాణ్ తాను మొదటి నుంచి ప్రస్తావిస్తున్నట్లు తన సామాజిక వర్గాన్ని ముందుగా ఆకర్షించేందుకు చాలా రోజులుగా పవన్ కళ్యాణ్ ప్రయ త్నం చేస్తున్నారు. ఇప్పుడు వారాహి విజయ యాత్ర కూడా వ్యూహాత్మ కంగా ఉభయ గోదావరి జిల్లాలలో నిర్వహించబోతున్నారు. అన్నవరం సత్యదేవుని సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి యాత్రకు శ్రీకారం చుట్టారు. సుమారు పది రోజులపాటు ఒక్కో నియోజకవ ర్గంలో రెండు రోజులపాటు పవన్ కళ్యాణ్ యాత్ర కొనసాగబోతోంది ఉదయం షెడ్యూలులో రైతులతోనూ, యువతతోను సంభాషిం చబోతున్నారు. మధ్యాహ్నం తర్వాత పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించబోతున్నారు. సాయంత్రానికి ఒకరోజు స్ట్రీట్ మీటింగ్స్.. ఇంకొకరోజు బహిరంగ సభలను నిర్వహించేలా ప్రణాళిక రచించారు జనసేన వ్యూహకర్తలు. జూన్ 21న గాని, 23న కానీ అమలాపురం కేంద్రంగా భారీ బహిరంగ సభకు జనసేన ప్లాన్ చేసింది. మధ్యలో బ్రేక్ తీసుకుంటూ విడతల వారీగా రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగబోతున్నట్లు తెలుస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీ ట్‌తో పొత్తు దాదాపు ఖరారు అయిన నేపథ్యంలో సీట్ల సర్దుబాటు విషయ ం కీలకంగా నుండి ఈ నేపథ్యంలోనే జనసేనకు పట్టున్న నియోజకవ ర్గాలను గుర్తించి దానికి అనుగుణంగా టిడిపి, బిజెపిలతో బేరసారాలకు సమాయత్తం కావాలని జనసేనాని భావిస్తున్నట్లు తెలుస్తోంది .తెలుగుదేశం పార్టీ సైతం ముందస్తు ఎన్నికలను అంచనా వేస్తోంది. దానికి అనుగుణంగా అధినేత చంద్రబాబు జిల్లాలలో పర్యటిస్తున్నారు. గత ఐదు నెలలుగా టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లో సం చరిస్తున్నారు. పలు దఫాలలో ఆయన అధికార వైసీపీ నేతలకు సవాళ్లు విసిరారు. పనిలో పనిగా వైయస్ జగన్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. ముందస్తు ఎన్నికలు వస్తే ఎలాంటి వ్యూహా లను అమలు చేయాలనే విషయంలో చంద్రబాబు అమరావతి కేంద్రం గా వ్యూహరచన చేస్తున్నారు. జిల్లాల వారీగా పార్టీ సీనియర్ నాయకు లను సమయత్తపరుస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను కొనసాగిస్తూనే వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చూసుకునే జాగ్రత్త పాటిస్తున్నారు చంద్రబాబు. ఇందులో భాగంగా జనసేనతో కల వబోతున్న సంకేతాలను చాలా కాలంగా ఇస్తున్నప్పటికీ తాజాగా ఉన్న ట్టుండి న్యూఢిల్లీ వెళ్లి బిజెపి అగ్ర నేత అమిత్ షా తో భేటీ అయి రావ డం ఏపీ రాజకీయాలలో కలకలం రేపింది. చాలా కాలంగా బిజెపి అధి నాయకత్వాన్ని కలవాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నప్పటికీ సాధ్య పడలేదు. తాజాగా జరిగిన భేటీకి ఎవరు చొరవ చూపారు అన్న విషయం పక్కన పెడితే బిజెపి-టిడిపి దగ్గర కాబోతున్నాయన్న సంకే తాలు చంద్రబాబు-అమిత్ షా-జెపి నడ్డాల సంయుక్త భేటీ తర్వాత బలపడ్డాయి. మునుముందు ఏపీలో టిడిపి-జనసేన-బిజెపి కలిసి కూ టమిగా మారబోతున్నాయి అన్నది దాదాపు ఖరారు అయ్యింది. తాజా గా ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు దోహదపడ్డాయి. పార్టీ శ్రేణులకు సందేశం ఇచ్చిన జగన్ మనకు అండ గా బిజెపి కూడా రాకపోవచ్చు అని సెలవిచ్చారు. తద్వారా ఏపీలోని అ న్ని రాజకీయ పక్షాలను ఒంటిచేత్తో ఎదుర్కొంటానన్న ధీమాను జగన్ వ్యక్తం చేశారు.నిజానికి విపక్ష పార్టీలు ప్రజా సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను తీసుకొని జిల్లాల్లో పర్యటిస్తూ ఉంటే అధికార పార్టీ గత నాలుగు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళుతుంది. వారంలో కనీసం రెండు కొత్త పథకాలను ప్రారంభిస్తూ.. ఆ సందర్భంగా రాష్ట్ర ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తూ తనను మరోసారి ఆశీర్వదించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరుతున్నారు. మరోవైపు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తరచూ పత్రికా సమావేశాలను నిర్వహించి గత నాలుగేళ్ల అభివృద్ధి అంశాలను వెల్లడిస్తున్నారు. తద్వారా ప్రజలకు తాము సాధించిన ప్రగతిని వివరిం చి మరోసారి ఎన్నికల్లో విజయం తనకే కట్టబెట్టాలని ప్రజలను కోరే ప్ర యత్నం చేస్తున్నారు. ఇలా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రాజకీయ పక్షాలు ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే పొలిటికల్ హీట్ పుట్టిస్తున్నా యి. కొందరు ఊహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ముందస్తు ఎన్నిక ల జరిగితే దానికి అనుగుణంగా ఆల్మోస్ట్ అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్న ట్లు అవగతం అవుతోంది. మరి ముందస్తు ఎన్నికలు వస్తాయా లేక సా ర్వత్రిక ఎన్నికలతో పాటే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతాయా అన్నది కాలమే తేల్చాల్సి ఉంది.

# ప్రతిభను కనబరిచి పథకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు



**మక్తల్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

2వ జాతీయ ఓపెన్ కరటే చాంపియన్ షిప్ గాజువాక విశాఖపట్నంలో జరిగినటువంటి జాతీయ స్థాయి కరాటే పోటీలలో మంచి క్రీడా ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు, వెండి పథకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మత్స్యకార సంఘ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ కరాటే సాధన చేయడం వలన మానసిక ఉల్లాసము, శారీర దారుఢ్యము, సంఘంలో గౌరవము, అదేవిధంగా మంచి క్రమశిక్షణతో పాటుగా చదువులో చురుకుదనం అందుకొరకే ప్రతి ఒక్కరూ ఈ కరాటే శిక్షణ తీసుకోవాలని వారు తెలియజేశారు. అనంతరము బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు అఖిలా, కీర్తి, మనీషా, వెండి పతకాలు సాధించిన విద్యార్థులు వంశీ, అన్సర్ ,వినయ్, లను వారు మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. వారు మాట్లాడుతూ డ్రాగన్ చోటు ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ గారిని అభినందించారు. నిరంతరము కరాటేలో మంచి క్రమశిక్షణను నేర్పుతున్నటువంటి సలాంబిన్ ఉమర్ మరియు కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి సలీం లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రేడియంట్ పాఠశాల డైరెక్టర్ అంజి రెడ్డి , ప్రిన్సిపల్ బాల్ రెడ్డి, మరియు కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అవార్డు అందుకున్న డాక్టర్ చక్రధర్ గౌడ్



**మక్తల్, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

దశాబ్ద ఉత్సవంలో భాగంగా మక్తల్ వెంకటేశ గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న డాక్టర్ చక్రధర్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి. డాక్టర్ శ్రీకాంత్. జూనియర్ అసిస్టెంట్ పాలమూరు యాదగిరి. మునవర్ అలీ. శ్రీధర్. సుధాకర్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



**కొత్తగూడ, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

బుధవారం కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన సిద్ధ బోయిన వీరాస్వామి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జెడ్పీటీసీ ఎంపీపీ లు ఎంపీటీసీ, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కూరలకు గాయాలు



**గుంటూరు , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

తెలుగురాష్ట్రాల్లో కూరగాయల ధరలు కొండెక్కాయి. మార్కెట్‌లో ఏ కూరగాయను ముట్టుకున్న ధరల షాక్ కొడుతుంది. మిగిలిన కూరగాయలు, పండ్లది ఇదే పరిస్థితి. ఎండలు పెరిగిపోతున్న కారణ ంగా కూరగాయలు, పండ్ల దిగుబడి దాదాపు 30 శాతం తగ్గిపోను ంది. అంటే ధరలు భగ్గుమనడం ఖాయం. వేసవి ఎండలు ముదరడ ంతో పంటల దిగుబడి తగ్గింది. ఇతర ప్రాంతాల నుంచి తీసుకువ చ్చేవి కూడా ఎండలకు చాలా వరకు పాడైపోతుండడంతో ఆ నష్టాల ను పూడ్చుకోవడానికి వ్యాపారులు ధరలను పెంచి విక్రయిస్తున్నారు. దీంతో కూరగాయలు కొనేదెట్టా.. తినెదెట్టా అని సామాన్యులు నిట్టూరుస్తున్నారు.ఆకుకూరలు, క్యాబేజీ, క్యాలిఫ్లవర్, టమాట వంటి కూరగాయల సైజు తగ్గడమే కాదు. వాటిలో పోషక విలువలు గణనీయంగా తగ్గిపోతాయని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్త ం చేస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, తేమ కారణంగా పంటలకు తెగు ళ్లు, కీటకాల సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంది. పగటి ఉష్ణోగ్ర తలు, రాత్రి ఉష్ణోగ్రతల మధ్య పెద్ద తేడా లేకపోవడంతో మొక్కలు హీట్ స్ట్రెస్ నుంచి కోలుకోలేకపోతున్నాయి.ధరలు అమాంతం పెరి గాయి. అందరికి అందుబాటులో ఉండే టమోటా.. కిలోకి రూ 60 వరకు అమ్ముతున్నారు.. పచ్చి మిర్చి సెంచరీ కొట్టేసింది. బీర, కాకర, చిక్కుడు కాయ కిలోకు రూ. 100లకు పైగా అమ్ముతున్నారు. ప్రధాన మార్కెట్ లో ధరలు ఇలా ఉంటే గల్లీ మార్కెట్ లో మరో 20 శాతం అదనంగా అమ్ముతున్నారు. రూ. 500 పెట్టి కూరగాయలు కొంటే. రెండు రోజులకి కూడా రావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆకు కూర ధరలు కూడా అవాక్కయ్యేలా చేస్తున్నాయి. కొత్తిమీర, పుదినా ధరలు కూడా బిత్తరపోయేలా చేస్తున్నాయి. కూరగాయల ధరలతో పాటు చికెన్ ధర కూడా కొండెక్కింది. కిలో చికెన్ రూ. 350 ఉండటంతో సామాన్యులకు ఏం కొనాలో.. ఏం తినాలో తెలియడం లేదు.

# సంక్రాంతికి బిగ్ ఫైట్

**హైదరాబాద్ , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

మాస్ మహారాజా రవితేజ ఇప్పుడు ఫుల్ ఫామ్ లో ఉన్నాడు. హిట్టు, ఫ్లాప్స్ తో తో సంబంధం లేకుండా వరుస సినిమాలను ప్రకటిస్తున్నాడు. రీసెంట్ గా 'రావణాసుర' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించిన రవితేజ ఈ దసరాకి 'టైగర్ నాగేశ్వరరావు'గా ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. కాగా ఇప్పుడు తన కొత్త సినిమా 'ఈగల్'ను రాబోయే సంక్రాంతికి విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఫ్యాన్స్ లో మరింత జోష్ నింపాడు. రీసెంట్ టైమ్ లో మాస్ మహారాజా రవితేజ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్ హిట్ అందుకున్న సినిమా 'ధమాకా'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఇదే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తో 'ఈగల్' మూవీ చేస్తున్నాడు రవితేజ. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నుంచి దర్శకుడిగా మారిన కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్లో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాకి 'ఈగల్' టైటిల్‌ను ప్రకటిస్తూ రిలీజ్ చేసిన టీజర్ వీడియోలో రవితేజ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. అతన్ని పట్టుకోవడానికి రా ఏజెన్సీ వెతుకుతూ ఉంటుంది. ఇంతలో ఓ వ్యక్తి అతను పత్తి పండించే రైతు అని చెబుతాడు. తనకి ఇంకొన్ని అవతారాలు కూడా ఉన్నాయి. చివరగా రవితేజ ఓ నది దగ్గర నిలబడి పాక్షికంగా ఉన్నతన ముఖాన్ని చూపిస్తారు. ఆ తర్వాత 'ఈగల్' అనే టైటిల్ ని టైటిల్ ని రివీల్ చేశారు. టైటిల్ ప్రజెంటేషన్ లో భాగంగా విడుదలైన ఈ గ్లిమ్స్ వీడియో లో అనుపమ పరమేశ్వరన్, నవదీప్, మధుబాల వంటి తారాగణం కూడా కనిపించారు. కావ్య థాపర్ మరో హీరోయిన్ గా నటిస్తోంది. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభట్ల సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాదులో జరుగుతోంది. ఇక గ్లిమ్స్ వీడియో లోనే ఈగల్ సినిమా 2024 సంక్రాంతికి విడుదల కానుందని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. అయితే ఈ సినిమా కంటే ముందు సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సంక్రాంతి బెర్త్ ని కన్ఫర్మ్ చేసుకుంది.త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా జనవరి 13న సంక్రాంతి కానుక విడుదల కాబోతోంది. దీంతో 2024 సంక్రాంతికి రవితేజ - మహేష్ బాబుల మధ్య బాక్సాఫీస్ వార్ జరగబోతోంది. నిజానికి ఈ ఇద్దరు హీరోలకు సంక్రాంతి సీజన్ మంచి సక్సెస్ ని అందించింది. గతంలో రవితేజ నటించిన 'క్రాక్' సినిమా సంక్రాంతికి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'సరిలేరు నీకెవరు' సైతం సంక్రాంతి కానుకగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. అయితే ఈసారి మాస్ మహారాజా రవితేజ 'ఈగల్' మూవీ సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' తో పోటీ పడనుంది. మరి ఈ పోటీలో ఎవరిది పై చేయి అవుతుందో చూడాలి. ఇక 'గుంటూరు కారం' విషయానికొస్తే.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్ రాధాకృష్ణ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. సినిమాలో మహేష్ బాబు కి జోడిగా పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ గ్లిమ్స్ కి అనూహ్య స్పందన లభించింది. 'అతడు', 'ఖలేజా' వంటి సినిమాల తర్వాత త్రివిక్రమ్ - మహేష్ కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్ ఎంటర్టైనర్ గా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాకి ఎస్,ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

# తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్ట్

**చెన్నై , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ, ఆయన సోదరుడు అశోక్ నివాసాలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ బుధవారం ఉదయం నుంచి దాడులు నిర్వహించింది. దాదాపు 17 గంటల పాటు ఈ సోదాలు జరిగాయి. అనంతరం తెల్లవారుజామున 2 గంటల సమయంలో వారిని చెన్నై నుంగంబాక్కంలోని ఈడీ కార్యాలయానికి తరలించారు. సెంథిల్ బాలాజీని విచారణ కోసం తీసుకెళ్లారా లేక అరెస్టు చేశారా అనే దానిపై సందిగ్ధత నెలకొనగా, ఆయనను అరెస్టు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. సెంథిల్ బాలాజీని అధికారులు తీసుకెళ్తుండగా అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో ఆయనను ఒమందురార్ ప్రభుత్వాసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్పించారు. ముందుజాగ్రత్తగా అక్కడ పారామిలటరీ బలగాలను మోహరించారు.నిన్న తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి వి.సెంథిల్ బాలాజీ ఇంటిపై ఈడీ దాడులు చేసిన తర్వాత ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు ప్రధాన ప్రతిపక్ష నేతలు ఈ దాడులను ఖండించారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న ప్రభుత్వాల మంత్రులపై ఈడీ చర్యలు కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సెంథిల్ బాలాజీ కార్యాలయంపై దాడితో అప్రజాస్వామిక కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే నేతలే లక్ష్యంతో ఈడీ ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు చేరువైందన్నారు. మంత్రి సెంథిల్ బాలాజీ సెక్రటేరియట్ కార్యాలయంపై ఈడీ దాడులు ఫెడరల్ వ్యవస్థపై ప్రత్యక్ష దాడి అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై బీజేపీ అనుసరిస్తున్న బ్యాక్ డోర్ వ్యూహం సత్ఫలితాలను ఇవ్వదు. బీజేపీ కక్షసాధింపు రాజకీయాలను గమనిస్తున్న ప్రజల మౌనాన్ని తక్కువ అంచనా వేయకూడదు. ఇది 2024 తుఫాను ముందు ఉన్న శాంతి తప్ప మరేమీ కాదని, ఇది బీజేపీని తుడిచేస్తుందని అన్నారు.తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి కార్యాలయం సోదాల్లో ఈడీని దుర్వినియోగం చేయడాన్ని తమ పార్టీ ఖండిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ ప్రభుత్వం వేధింపులకు, బెదిరింపులకు చేస్తున్న ప్రయత్నాలు. రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం మోదీ ప్రభుత్వ లక్షణం. ప్రతిపక్షాలను అణగదొక్కడంలో ఈ ఎత్తుగడలు సఫలం కావు అని అన్నారు. ఈ ఘటనపై స్పందించిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ 'ప్రతిపక్షాలను వేధించడానికి, భయపెట్టడానికి బీజేపీ కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీపై ఈడీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయ కక్ష సాధింపు చర్యలతో బీజేపీ ప్రజాస్వామ్యానికి కోలుకోలేని నష్టం చేస్తోందన్నారు.తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ దాడులపై కేంద్రాన్ని టార్గెట్ చేశారు. డీఎంకేపై బీజేపీ చేస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను ఖండిస్తున్నామన్నారు. కేంద్ర సంస్థల దుర్వినియోగం యథేచ్ఛగా కొనసాగుతోంది. తమిళనాడు మంత్రి రాష్ట్ర సచివాలయం, ఆయన అధికారిక నివాసంపై ఈడీ దాడులు ఆమోదయోగ్యం కాదు. ఇది బీజేపీ హేయమైన చర్య అన్నారు.కరూర్ జిల్లాకు చెందిన డీఎంకే సీనియర్ నేత బాలాజీ మాట్లాడుతూ అధికారులు తన కార్యాలయానికి ఏం వెతుక్కుంటూ వచ్చారో తనకు తెలియదని అన్నారు. దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖను కూడా ఆయనే నిర్వహిస్తున్నారు. గతంలో అన్నాడీఎంకేలో ఉన్న బాలాజీ దివంగత జయలలిత ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ ఏ) నిబంధనల ప్రకారం ఈడీ చర్యలు తీసుకుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి .మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మంగళవారం సెంథిల్ బాలాజీ నివాసాల్లో సోదాలు నిర్వహించింది. ఈరోడ్‌తో పాటు బాలాజీ సొంత జిల్లా కరూర్‌లో కూడా సోదాలు నిర్వహించారు. సచివాలయంలోని బాలాజీ కార్యాలయ గదిలో కూడా సోదాలు చేశారు. అనంతరం ఆయన్ని రాత్రి 2 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో రాష్ట్రంలో బాలాజీకి సన్నిహితుల నివాసాల్లో కూడా ఆదాయపు పన్ను శాఖ సోదాలు నిర్వహించింది. గత నెలలో కరూర్ లోని బాలాజీకి సంబంధించిన కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు చేసేందుకు వెళ్లిన ఆదాయపు పన్ను శాఖ అధికారులపై దాడి జరిగింది. అందుకే ఈసారి ఈడీ అధికారుల వెంట కేంద్ర పారామిలటరీ బలగాల సిబ్బంది ఉన్నారు.

# చల్మెడ వర్సెస్ చెన్నమనేని

**కరీంనగర్ , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

వేములవాడ బీఆర్ఎస్ ఆధిపత్య పోరు మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేనికి చెక్ పెట్టేందుకు చల్మెడ పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలో యాక్టివ్ గా ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు వేములవాడలో బీఆర్ఎస్ నేతల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. దీంతో రాజన్న సన్నిధిలో రాజకీయాలు ఆసక్తిగా మారాయి. ఇంతకాలం చక్రం తిప్పిన చెన్నమనేని రమేష్ బాబుకు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. వేములవాడలో టికెట్ ఆశిస్తున్న మరో నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం చర్చకు దారితీసింది. దీంతో వేములవాడలో చల్మెడ వర్సెస్ చెన్నమనేని రాజకీయం నడుస్తోందని స్థానికులు అంటున్నారు.వేములవాడ మల్లారం క్రాసింగ్ వద్ద చల్మెడ లక్ష్మీ నరసింహారావు క్యాంప్ ఆఫీస్ ను ప్రారంభించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత ప్రభాకర్ రావు క్యాంప్ ఆఫీసును ఓపెన్ చేశారు. వేములవాడ నుంచి చల్మెడ లక్ష్మీనరసింహారావు పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతున్న క్రమంలో ఆయన క్యాంప్ ఆఫీసు ప్రారంభించడం సంచలనం అయింది. ఈ ఆఫీస్ తన వ్యక్తిగతమని ఇక్కడ ప్రజలకుసేవలందించేందుకు అందుబాటులో ఉంటానని చల్మెడ చెప్తున్నప్పటికీ అసలు కారణం వేరే ఉందని చర్చ మొదలైంది. చల్మెడ బీఆర్ఎస్ లో చేరినప్పటి నుంచీ వేములవాడ నుంచి పోటీ చేస్తారన్న ఊహాగానాలు మొదలయ్యాయి. కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబును కాదని మరో నేతకు టికెట్ ఇస్తారా? అన్న అనుమానం కూడా వ్యక్తమైంది. అయితే చల్మెడ మాత్రం తన వ్యక్తిగత ఇమేజ్ పెంచుకుంటూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.చల్మెడ ఆనందరావు ఆసుపత్రి ద్వారా వేములవాడ పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని లక్ష్మీనరసింహారావు తెలిపారు. సేవా కార్యక్రమాలు మరింతగా అందించేందుకు క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. మరోరకంగా అవకాశం ఇస్తే సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని లక్ష్మీనరసింహారావు తెలిపారు. అయితే ఈ ఆఫీస్ తన వ్యక్తిగతమన్న ఆయన... పార్టీ కార్యాలయం మాత్రం కాదని తేల్చి చెప్పారు. అధిష్టానం అవకాశం ఇస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. వ్యక్తిగత క్యాంప్ ఆఫీసు ఏర్పాటుతో చల్మెడ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే ఈ ఆఫీస్ ప్రారంభోత్సవానికి వేములవాడకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. కొద్ది కాలంగా వేములవాడలో చల్మెడ లక్ష్మీ నరసింహారావు , ఎమ్మెల్యే రమేష్ బాబు మధ్య టికెట్ కోసం వివాదం కొనసాగుతోంది. ఇద్దరు నేతలు ఎవరికి వారే తనదే టికెట్ అంటూ అనుచరుల వద్ద చెబుతున్నారు. ఇందులో భాగంగా ఎవరికి వారే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఇరువురు అనుచరులు రెండు వర్గాలుగా విడిపోయి విమర్శలు కూడా చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చల్మెడ క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించడం మరింత హాట్ టాపిక్ గా మారింది. దీంతో వేములవాడ రాజకీయం మరోసారి వేడెక్కింది.

## బహుజనులకు రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యం

**మంథని , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

బహునులకు రాజ్యాధికారం తీసుక రావడమే మా అంతిమ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రములో బీఎస్పీ పార్టీ నాయకులు పని చేస్తున్నారని బీఎస్పీ మంథని నియోజకవర్గం ఇంచార్జి జనగామ రవి కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి మంథని మండలంలోని ఉప్పట్ల గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి బీఎస్పీ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించి ఏనుగు గుర్తును ప్రచారం చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం రావాలనే అంతిమ లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. మహనీయులు కలలు కన్న రాజ్యం కోసం జ్యోతి రావు పూలే, అంబేద్కర్, కాన్షిరాం ఆశయాలను నెరవేర్చడం కోసం, బహుజన రాజ్యం తీసుక రావడం కోసం పేద బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయడం కోసం బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి పోరాటం చేస్తున్నారన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రము లో ప్రతి గడప గడప కు, ప్రతి పల్లె పల్లెకు బీఎస్పీ ని తీసుకువెళున్నామన్నారు.

## తాతయ్యగుంట జాతర వారోత్సవాలు

**తిరుపతి, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

శ్రీ తిరుపతి తాతయ్యగుంట జాతర వారోత్సవాలు ముగిశాయి.. అమ్మవారి జాతరను నాలుగు వారాల పాటు వైభవంగా నిర్వహించారు ఆలయ అధికారులు.. నాలుగు మంగళవారాల్లో విశేష అలంకరణ చేసారు.. చివరి వారంలో రూ.10 రూపాయల నోట్ల నుంచి రూ.500 నోట్లను మాల రూపంలో తయారు చేశారు. ఆలయంలోని నలుమూలల అలంకరణ చేశారు. అమ్మవారిపై రూ.500 నోట్ల కట్టలను అలంకరణ చేశారు. చివరి వారం కావడంతో అమ్మవారి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. భారీ స్థాయిలో అమ్మవారికి పొంగళ్ళు, జంతు బలులు సమర్పించారు. నేటి అర్ధరాత్రితో అమ్మవారి జాతర వారాలు వైభవంగా ముగియనున్నాయిఏటా డిసెంబరు నెల వచ్చేసరికి గంగమ్మ జాతర గురించి చర్చల సందడి మొదలైపోతుంది. జాతర జరిగేది మే నెల మొదటి మంగళవారం అయినప్పటికీ...దాదాపు 4 నెలల ముందుగానే..అంటే డిసెంబరులో వచ్చే రెండో ఆదివారం అర్ధరాత్రి చాటింపు వేసి తేదీలు ప్రకటించేస్తారు. ఎందుకంటే.. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా జాతర సమయానికి స్వస్థలాలకు చేరుకోవాలన్నది ఓ కారణం కాగా... వారం పాటూ వైభవంగా జరిగే జాతరకు ఏర్పాట్లు చేసుకోవాలంటే ఆమాత్రం సమయం ఉండాలి మరి. వందల సంవత్సరాలుగా సాగుతూ వస్తున్న ఈ జాతరకు కేవలం తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు...ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రవాసులు కూడా భారీగా తరలివస్తారు. తిరుపతి నగరంలో కొలువు తీరిన ఏడుగురు అక్కా చెల్లెళ్ళు అంకాళమ్మ, మాతమ్మ, ఉప్పంగి మారెమ్మ, తాళ్ళపాక పెద గంగమ్మ, ముత్యాలమ్మ, వేషాలమ్మ, గంగమ్మలకు జాతర కైంకర్యాలు ఘనంగా నిర్వహిస్తారు. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామికి చెల్లెలిగా భావిస్తారు. అందుకే టీటీడీ తరపున అమ్మవారికి పట్టుచీర సమర్పిస్తారు అధికారులు. మే నెల మెదటి మంగళవారం అర్ధరాత్రి కైకా వంశీయుల ఆధ్వర్యంలో చాటింపు కార్యక్రమంతో జాతర మె?దలవుతుంది..ఆ తర్వాత మంగళవారానికి జాతర పూర్తవుతుంది. అయితే ఈ వారం రోజులు మాత్రం ఊర్లోంచి ఎవ్వరూ పొలిమేర దాటి వెళ్లరు. రాయలసీమలో పాలేగాళ్ళ రాజ్యం నడుస్తున్న రోజుల్లో తిరుపతిని పాలించే పాలెగాడి అరాచకత్వానికి అంతుండేది కాదు. తిరుపతి పాలెగాడి కన్నుపడిన మహిళా తప్పించుకునే అవకాశం ఉండేది కాదు. ఆ కామాంధుడి బారినుంచి మహిళలను తప్పించేందుకు ప్రజలు నానా కష్టాలు పడేవారు. తిరుపతికి సమీపం అవిలాల గ్రామంలోని కైకాల కులస్థుల ఇంట్లో పుట్టిన ఓ ఆడబిడ్డను తిరుపతికి చెందిన ఓ వ్యక్తి దత్తత తీసుకున్నాడు..ఆమె పేరు గంగమ్మ. ఓ సారి పాలిగాడి కన్ను గంగమ్మపై పడింది... ఆమెను బలవంతం చేయబోతుండగా ఉగ్రరూపం దాల్చిన గంగమ్మ పాలెగాడిని సంహరించేందుకు వెంటాడింది. భయపడిన పాలెగాడు దాక్కున్నాడు..తనని బయటకు రప్పించేందుకు వారం రోజుల పాటూ రకరకాల వేషాలు వేసుకుని వెతికింది గంగమ్మ. బైరాగిగా, మాతంగిగా ఇంకా రకరకాల వేషాలు వేసుకుని తిరిగింది. చివరిగా దొర వేషంలో వెళ్లడంతో...తన దొరే వచ్చాడనుకుని పాలెగాడు బయటకు రావడంతో విశ్వరూపం చూపిన గంగమ్మ ఆ రాక్షసుడిని సంహరించింది. మరుసటి రోజు మాతంగి వేషధారణలో వెళ్లి పాలెగాడి భార్యని ఓదార్చుతుంది. దుష్టుడైన పాలెగాడిని సంహరించిన గంగమ్మ తల్లిని శక్తి స్వరూపిణిగా భావించి జాతర చేయడం ప్రారంభించారు.

## డోలీలో నిండు గర్భిణిని 8 కిలోమీటర్లు

**ఏలూరు , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపెల్లి పంచాయితీ బూరిగ గ్రామంలో 40 కుటుంబాలు వారు కొండ శిఖర్ గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. కరెంటు సౌకర్యం లేని గ్రామం. ఏదైనా అనారోగ్యం వస్తే బూరుగ గ్రామం నుండి వాణిజ గ్రామం మెంటాడ మండలం ఎనిమిది కిలోమీటర్లు డోలు కట్టుకొని వాణిజ గ్రామం వరకు తీసుకెళ్లే పరిస్థితి ఉంది. అక్కడి నుంచి ఆటోలో మెంటాడ ప్రభుత్వాసుపత్రికి డోలి ప్రయాణం వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. సోమిల చిన్నమ్మి (25) 8 నెలల గర్భిణికి వైద్య సేవల కోసం 8 కిలోమీటర్లు కారు దట్టమైన అడివిలో డోలి ప్రయాణం చేయాల్సి వచ్చిందని కుటుంబసభ్యులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇకనైనా తమ సమస్యలు పట్టించుకుని, పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న కనీసం తాగటానికి నీరు, కరెంటు, రోడ్డు సౌకర్యం లేనటువంటి గిరిజన గ్రామంలో పశువులు, మనుషులు ఒకే చోట మంచినీరు తాగి బతుకుతున్నా. తరచూ అనారోగ్యం వస్తుంది డోలు మూసుకుని వెళ్లే పరిస్థితి ఇప్పటికీ ఉంది అభివృద్ధికి కొన్ని కోట్లు ఖర్చు పెట్టావని ఐటిడిఏ అధికారులు రాజకీయ నాయకులు ప్రకటనలు ప్రకటిస్తున్నారు. వాస్తవానికి రియల్ ఎస్టేట్ వ్యాపారం, మైనింగ్ కొనులు కోసం. టూరిజం ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నారు తప్ప.. కనీసం మా కొండ శిఖర గ్రామాలకి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఉదయం 6 గంటలకు బయలుదేరితే మూడు గంటలు డోలు ప్రయాణంలో వాణిజ గ్రామానికి వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో మా ఓట్ల కోసం అయితే అనేక హామీలు ఇస్తుంటారు. మమ్మల్ని మోసం చేసి మా భూములు కూడా స్థానిక రెవెన్యూ అధికారి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కుమ్మక్కవి మా భూమి రికార్డులన్నీ మార్పు చేశారు. మాకు బతకడానికి ఏ ఆధారం లేదు. కొల్లూరు ప్రాంతంలో వలసలు పోతున్నాం. మా ప్రాణాలు కాపాడుకోవాలంటే డోలి కట్టుకొని ఎనిమిది కిలోమీటర్ల ప్రయాణం చేయాలి. ఇవి మా బతుకులు. ఇప్పటికైనా మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నాము. గ్రామ పెద్ద సోముల కొత్తయ్య. సోమల జోగయ్య హాస్పిటల్ కి వెళ్లి చెకప్ చేయించారు. తక్షణమే మారుమూల గ్రామాలకు కరెంటు రోడ్డు మంచినీరు సౌకర్యం కల్పించాలి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు కే గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జంబో కార్యవర్గం....

**హైదరాబాద్ , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని భారీగా విస్తరించారు బండి సంజయ్. ఒక్కరో ఇద్దరో కాదు.. ఏకంగా 125 మందికి చోటిచ్చారు. అంతేకాదు.. మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మేయర్‌లు, జడ్‌పీ ఛైర్మన్లతో సహా రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లంతా రాష్ట్రకార్యవర్గ సమావేశాలకు స్పెషల్ ఇన్వైటీస్ అని ప్రకటించారు బండి సంజయ్. ఇదే ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది.ఓ వైపు అధ్యక్షుడి మార్పు అంటూ వార్తలు వెల్లువెత్తుతున్నాయి. బండి సంజయ్ స్థానంలో ఈటల రాజేందర్‌కు బాధ్యతలు అప్పగిస్తారన్న వార్తలు గుప్పుమన్నాయి. మరోవైపు ఈటలకు వ్యతిరేకంగా పార్టీ బ్యాక్‌గ్రౌండ్‌లో కథ నడుస్తోందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఈలోగా బండి సంజయ్ తన మార్కు జంబో కమిటీని ప్రకటించేశారు.

## భానుడి భగభగలు

**కడప, జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ.. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. కొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నప్పటికీ.. మరికొన్ని చోట్ల ఎండలు మాత్రం తగ్గేదేలే అంటూ మాడు పగలగొడుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా.బిఆర్ అంబేద్కర్ బుధవారం తెలిపారు. రేపు 188 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 195 మండలాల్లో వడగాల్పులు, ఎల్లుండి 23 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 248 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఏపీలో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో 45ళీఅ, ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44.9ళీఅ, కాకినాడ జిల్లా సీతంపేటలో 44.7ళీఅ, పల్నాడు జిల్లా రవిపాడులో 44.3ళీఅ అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. బాపట్ల-43, ఒంగోలు-43, నందిగామ-42, మచిలీపట్నం-42, కాకినాడ-42, అమరావతి-42, గన్నవరం-42, నెల్లూరు-42, నంద్యాల-41, తిరుపతి-41, నర్సాపురం-41, కడప-41, కర్నూలు-39, అనంతపురం-39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే 112 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 220 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు.ఎండ తీవ్రతకు జనం ఇళ్ల నుంచి బయటికిరావడం లేదు. వ్యాపారులు షాపులు కూడా తెరవడం లేదు. దీంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఎండల తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. దీంతోపాటు అక్కడక్కడ ఈదురగాలులతో వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే కూలీలు, పుశు-గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదన్నారు.

## ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ

**-నేడు ఆయన వర్ధంతి**

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించి, తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి శ్రీశ్రీగా ఎదిగి, మహాకవిగా గుర్తింపు పొందారు శ్రీరంగం శ్రీనివాసరావు, 1910 ఏప్రిల్ 30న పూడిపెద్ది వెంకటరమణయ్య దంపతులకు విశాఖపట్నంలో జన్మించాడు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఈయన ఇంటి పేరు శ్రీరంగం గా మారింది. శ్రీశ్రీ ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం విశాఖపట్నం లో జరిగింది. శ్రీశ్రీ తన రచనా వ్యాసంగాన్ని తన ఏడవ యేటనే ప్రారంభించాడు. తన మొదటి గేయాల పుస్తకం ఎనిమిదవ యేట ప్రచురింపబడింది.1931లో మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ పూర్తి చేశాడు.1935లో విశాఖలోని మిసెస్ ఎవిఎస్ కాలేజీలో డిమాన్స్టేటరుగా చేరాడు. 1938 లో మద్రాసు ఆంధ్రప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తర్వాత ఢిల్లీ ఆకాశవాణిలోను, నిజాం సంస్థానంలోను, ఆంధ్రవాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుంచి 1940 వరకు తాను రాసిన 'గర్జించు రష్యా', 'జగన్నాథ రథ చక్రాలు' వంటి గొప్ప కవితలను సంకలనం చేసి 'మహా ప్రస్థానం' అనే పుస్తకంగా ప్రచురించాడు శ్రీశ్రీ. తెలుగు సాహిత్యపు దశను, దిశను మార్చిన పుస్తకం గా శ్రీశ్రీ మహాప్రస్థానం మిగిలిపోయింది. ఈయన ప్రముఖ హాస్యనటుడు రాజబాబుకు తోడల్లుడు. శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడు. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ఆయన ప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది మరియు నాస్తికుడు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందాడు. వివిధ దేశాల్లో ఎన్నోమార్లు పర్యటించాడు. ఎన్నో పురస్కారాలు పొందాడు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు వీటిలో కొన్ని. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసాడు. 1970లో అతని షష్టిపూర్తి ఉత్సవం విశాఖపట్నంలో జరిగింది. ఆ సందర్భంగానే అతను అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. కొంతకాలం క్యాన్సరు వ్యాధి బాధకు లోనై 1983 జూన్ 15 న శ్రీశ్రీ మరణించాడు. మహాప్రస్థానం ఆయన రచించిన కావ్యాల్లో ప్రసిద్ధమైనది... మరో ప్రపంచం,మరో ప్రపంచం,మరో ప్రపంచం పిలిచింది!పదండి ముందుకు,పదండి త్రోసుకు!పోదాం, పోదాం పైపైకి!కదం త్రొక్కుతూ,పదం పాడుతూ,హృదాంతరాళం గర్జిస్తూ-పదండి పోదాం,వినబడలేదామరో ప్రపంచపు జలపాతం? దారిపొడుగునా గుండె నెత్తురులుతర్పణ చేస్తూ పదండి ముందుకు! బాటలు నడచీ,పేటలు కడచీ,కోటలన్నిటిని దాటండి!నదీ నదాలూ, అడవులు, కొండలు,ఎడారులా మన కడ్డంకి?పదండి ముందుకు! పదండి త్రోసుకు!పోదాం, పోదాం, పైపైకి!ఎముకులు క్రుళ్ళిన,వయస్సు మళ్ళినసోమరులారా! చావండి!నెత్తురు మండే,శక్తులు నిండే, సైనికులారా! రారండి!"హరోం! హరోం హర!హర! హర! హర! హర!హరోం హరా!" అని కదలండి!మరో ప్రపంచం,మహా ప్రపంచంధరిత్రినిండా నిండింది!పదండి ముందుకు,పదండి త్రోసుకు! ప్రభంజనంవలె హోరెత్తండీ!భావ వేగమున ప్రసరించండీ! వర్షుకాభ్రములన ప్రళయఘోషవలెపెళ పెళ పెళ పెళ విరుచుకు పడండి! పదండి,పదండి,పదండి ముందుకు!కనబడలేదా మరో ప్రపంచపు కణకణమండే త్రేతాగ్ని?ఎగిరి, ఎగిరి, ఎగిరి పడుతున్నవిఎనభై లక్షల మేరువులు!తిరిగి, తిరిగి, తిరిగి సముద్రాల్జలప్రళయ నాట్యం చేస్తున్నవి!సలసలక్రాగే చమురా? కాదిదిఉష్ణరక్త కాసారం! శివసముద్రమూ,నయాగరావలెఉరకండీ! ఉరకండీ ముందుకు!పదండి ముందుకు!పదండి త్రోసుకు!మరో ప్రపంచపు కంచు నగారావిరామ మెరుగక మ్రోగింది! త్రాచులవ లెనూ,రేచులవలనూ, ధనంజయునిలా సాగండి! కనబడలేదా మరో ప్రపంచపుఅగ్నికిరీటపు ధగధగలు,ఎర్రబావుటా నిగనిగలు, హోమ జ్వాలల భుగభుగలు?

## ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ట్రాన్స్‌ఫర్‌కు ఓకే

**హైదరాబాద్ , జూన్ 14 (తీన్మార్ న్యూస్):**

జేఎన్‌టీయూ పరిధిలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు.. ఒక కాలేజీ నుంచి మరొక కాలేజీకి మారేందుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు కళాశాలల మార్పునకు అనుమతిస్తూ జేఎన్‌టీయూ హైదరాబాద్ జూన్ 12న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఒక కాలేజీ నుంచి మరో కాలేజీకి, ఒక యూనివర్సిటీ నుంచి మరో యూనివర్సిటికి, అటానమస్ కాలేజీ నుంచి నాన్ అటానమస్ కాలేజీకి, ఇలా రకరకాల పద్ధతిలో విద్యార్థులకు ట్రాన్స్‌పర్ చేసుకునే అనుమతి కోరుతూ విద్యార్థులు దరఖాస్తు కోరుతారు. స్టూడెంట్ ట్రాన్స్‌ఫర్లు అనేక కారణాలతో ముడిపడి ఉంటాయి. అందులో ప్రధానంగా ఆరోగ్య సమస్యలు కూడా ఉంటాయి. ఇలాంటి సందర్భంలో విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రభుత్వం స్టూడెంట్ ట్రాన్స్‌ఫర్ అయ్యే వెసులుబాటు కల్పించింది.

# దివ్యౌషధం కలబంద



కలబంద ఒక రకమైన ఔషధ మొక్కలు.. కలబంద చూడటానికి కొంచెం దట్టాంగా ముళ్ళ స్వభావం కలిగి ఉండి, జిగురులాంటి గుజ్జు పదార్థాంతో నిండి ఉంటుంది. కలబంద మొక్క అన్ని రకాలైనటువంటి భూముల్లో..కుండీల్లో కూడా పెరుగుతుంది. ఈ మొక్కను చాలా సులభంగా పెంచుకోవచ్చు. దీని నిర్వాహణ కూడా సులభమే..ఇది పొడవు తక్కువగా ఉంటుంది కాబటి గాలిలో ఉన్న తేమను పీల్చుకొనే జీవించే గుణం కలిగి ఉంటుంది. వేసవిలో దీనికి పూలు పూస్తాయి.

**లక్షణాలు..**

స్టోలాన్ ఉపవాయుగత కాండం గల బహువార్షిక గుల్మము. రసయుతమైన కంటక ఉపాంతంతో కత్తి ఆకారంలో నున్న సరళ పత్రాలు. అగ్రస్థ అనిశ్చిత విన్యాసంలో అమరిన ఎరుపు లేదా పసుపు రంగుతో కూడిన ఆకుపచ్చ పుష్పాలు. కక్షా విదారక ఫలాలు.

**ఆప్టికల్ లక్షణం...**

నీరు లభించని కాలంలో కలబంద ఆకుల్లో ఉన్న క్లోరోఫిల్ (%జప్త్రశ్రీశీతీశీజూప్త్రఎఅశ్రీశ్రీ%) నాశనమయ్యి రోడోక్సాన్థిన్ (%=ప్త్రశీసశీఇఖతీప్త్రఱఅ%) అనే ఎర్రటి పిగ్మెంట్ అభివృద్ధి చెందుతుంది. ఫలితంగా ఆకులు ఎర్రగా మారతాయి. నీరు లభించినప్పుడు క్లోరోఫిల్ అభివృద్ధి చెంది మరలా ఆకుపచ్చగా మారుతుంది. ఇంచుమించు అన్ని కలబంద జాతుల్లో ఈ లక్షణం ఉంటుంది. ఈ లక్షణాన్ని శాస్త్రీయ పరిభాషలో ఆప్టికల్ ప్రాపర్టీ (%ూజూఖశ్రీ రాతీశీజూవతీఎ%) అని అంటారు.

**ఉపయోగాలు...**

దీనిని కాస్మోటిక్స్ లోను, ఆయుర్వేద వైద్య విధానాల్లోను విరివిగా వాడుతున్నారు.

దీనితో లోషన్లు, యోగర్ట్ క్రీంలు, పానకాలు తయారు



చేస్తున్నారు.

జీర్ణశక్తిని పెంపొందించుకోడానికి, గుండె మంటని తగ్గించుకునేందుకు, అజీర్తివల్ల ఏర్పడే వ్యాధులు అరికట్టడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

కలబంద గుజ్జుని రోజ్‌వాటర్‌లో కలిపి శరీరానికి పూస్తే, శరీరంలోని మృత కణాలుపోతాయి. శరీరం కాలిన చోట కలబంద రసాన్ని వాడితే పూర్తి ప్రయోజనం చేకూరుతుంది.

ఉదయాన్నే పరగడుపున కల బంద ఆకుని తింటే, కడుపులో ఉన్న అన్ని రకాల వ్యాధుల్ని మటుమాయం చేస్తుంది. అలాగే సాధారణ వినియోగంలోకి వస్తే, కలబంద ఆకుల రసంలో కొబ్బరినీటిని కలిపి శరీరంలో ఉండే నల్లని భాగాలలో రాస్తూ వుంటే నల్ల మచ్చలుగానీ, మూలల్లో ఏర్పడిన నలుపుగానీ వెంటనే పోయి శరీర కాంతి పెరుగుతుంది.

కలబంద నోటి పరిశుభ్రతను మెరుగుపరుస్తుంది, పంటి మీద చేరే కల్మషం తగ్గిస్తుంది. దీని పై భారతదేశంలో చేసిన 2017 అధ్యయనం ప్రకారం, కలబంద టూత్‌పేస్ట్‌ను ఉపయోగించిన వ్యక్తులు ఎటువంటి ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోకుండా మెరుగైన నోటి ఆరోగ్యాన్ని పొందారు.

కలబందలో అలోయిన్ అనే రసాయనిక పదార్థం ఉంది. అలోయిన్ నందు

తాజా కలబంద గుజ్జు కీళ్ళనొప్పులు తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుంది.

జుట్టు సంరక్షణలో కూడా కలబంద తోడ్పడుతుంది. జుట్టు లోని చుండ్రు ని నివారిస్తుంది, జుట్టు నల్లగా మెరిపిసిపిఎందుకు దోహదపడనుంది. కలబంద ను కండీషనర్ లాగా కూడా ఉపయోగించవచ్చు.

ఎండా కాలంలో కమిలిన చర్మాన్ని మెరుగు పరచడానికి / సన్ ట్యాన్ నివారణకు కలబంద బాగా పనిచేస్తుంది.

**పెంచుకొనే విధానం...**

ఈ కలబంద మొక్కకు ముఖ్యంగా కావల్సిందే తగినటువంటి సూర్యరశ్మి. రోజంతా ఎండలో ఉన్నాకూడా మొక్కకు ఎటువంటి ఇబ్బంది కలగదు. నేలమీదైనా, కుండీలోనైనా బాగా పెరుగుతుంది.

అప్పుడప్పుడు ఈ మొక్కకు నీళ్ళు పోస్తే సరిపోతుంది.

దీనిని పెంచుకోవాలనుకొనే వారు జూన్, జూలైలో నాటుకొంటే బాగా పెరుగుతుంది. వేరు పిలకలు, కొమ్మ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చెందుతుంది. అలాగే ఈ మొక్కకు సాధారణ ఎరువు సరిపోతుంది.

అన్నిరకాల జాగ్రత్తలు తీసుకొంటున్న మొక్క పసుపు వర్ణంలోనికి మారితే అప్పుడు నీళ్ళు ఎక్కువ అవుతున్నట్టు గమనించి జాగ్రత్తపడాలి. తగినంత నీరు మాత్రమే పోయాలి.

శీతాకాలంలో ఈ మొక్కను అవుట్ డోర్ లో పెట్టుకోవడం కంటే ఇన్ డోర్ లో పెట్టుకోవడమే మంచిది. లేకుంటే మొక్కకు ఎక్కువ తేమ అంది మొక్క పెరగకుండా చేస్తుంది.

**చర్మ సౌందర్యం కొరకు..**

కలబంద రసంలో ముల్తాని మట్టి లేదా చందనం పౌడర్ కలిపి ముఖంపై లేదా చర్మంపై పూస్తే చర్మంలోనున్న మృతకణాలు మటుమాయం చేస్తుంది.

కలబంద గుజ్జు ముఖ వర్చస్సును పెంపొందించటంలో కీలక పాత్ర పోషిస్తుంది. కలబంద గుజ్జులో మోతాదుకు సరిపడా పుసుపు జోడించి ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే, ముఖం పై పేరుకున్నమురికి తొలగిపోయి కొత్త రూపును సంతరించుకుంటుంది.

**సన్ ట్యాన్ రిమూవల్ ప్యాక్..**

సహజమైన చర్మపు మెరుపును పోగొట్టి రంగు తగ్గిస్తుంది ట్యాన్. అలోవెరా జెల్‌లో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి ముఖం, మెడ మీద రాసుకోవాలి. పావుగంట తరువాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే ముఖం వెలుగును సంతరించుకుంటుంది.

**పిగ్మెంటేషన్ తొలగాలంటే..**

ముఖ చర్మము మీద చోటుచేసుకునే మచ్చలను తొలగించాలంటే అలోవెరా జెల్‌లో రోజ్ వాటర్ కలిపి ముఖంపై రాయాలి. బాగా ఆరాక వేళ్లతో వలయాకారంలో రుద్దుతూ కడిగేయాలి. ఈ ప్యాక్‌ను వారానికోసారి క్రమం తప్పక వేసుకుంటే పిగ్మెంటేషన్, వయసు, మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలు పోతాయి.

**ఆయిలీ స్కిన్ ఉంటే...**

కలబంద ఆకుల్లో ముళ్ల కొసలను కత్తిరించి మిగతా ఆకును ముక్కలుగా కోసి నీళ్లలో ఉడికించి గుజ్జులా చేయాలి. ఈ గుజ్జులో తేనె కలిపి ముఖానికి రాసి 20 నిమిషాలయ్యాక కడిగేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే చర్మంపై జిడ్డు పోయి ప్రకాశవంతంగా తయారవుతుంది.

**సున్నితమైన చర్మానికి...**

అలోవెరా జెల్, కీరా రసం, పెరుగు, రోజ్ నూనెను కలిపి ముఖం, మెడపై రాయాలి. పావుగంట తరువాత చల్లటి నీటితో కడిగేయాలి. చర్మంపై ర్యాష్, మురికి వదిలించటంలో ఈ ప్యాక్ అద్భుతంగా పనిచేస్తుంది.

**పొడి చర్మానికి...**

అలోవెరా జెల్, కాటేజ్ చీజ్, ఖర్జూరం, కీర దోస రసాలని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. దీనికి నిమ్మ రసం కలిపి ముఖానికి రాసి అరగంట తరువాత కడిగేయాలి. పొడిబారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకోవాలంటే ఈ ప్యాక్ వారానికోసారి వేసుకోవాలి.

**డిటాక్సిఫికేషన్ ఫేస్‌ప్యాక్..**

చర్మం తక్షణ మెరుపు సంతరించుకోవాలంటే అలోవెరా జెల్, మామిడి గుజ్జు, నిమ్మరసం కలిపి ప్యాక్ వేసుకోయాలి. 20 నిమిషాలాగి కడిగేస్తే చర్మం కాంతులీనుతుంది.





**అలోవెరా స్క్రబ్..**

చర్మపు మృతకణాలు తొలిగి కోమలంగా తయారవ్వాలంటే అలోవెరా జెల్, కీర దోస ముక్కలను కలిపి గుజ్జుగా చేసి ఇందులో ఓట్‌మీల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని ఐదు నిమిషాలపాటు చేతి వేళ్లను గుండ్రంగా తిప్పుతూ ముఖం మీద మర్దనా చేయాలి. పది నిమిషాల తరువాత నీళ్లతో కడిగేయాలి. ఈ ప్యాక్‌లను ఎక్కువ మొత్తంలో తయారుచేసి గాలి చొరబడని డబ్బాల్లో నింపి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఇంట్లోనే అలోవెరా జెల్ ప్యాక్స్ తయారుచేసుకోవటం వల్ల బ్యూటీపార్లర్ ఖర్చు తగ్గటంతోపాటు దుష్ప్రభావాలు లేని సౌందర్యం సొంతమవుతుంది.

**నల్ల, తెల్ల మచ్చలు ఉంటే ..**

కలబందని ఒక టేబుల్ స్పూన్ నిమ్మ రసంతో కలిపి ముఖం మీద ఎక్కడైతే తెల్ల, నల్ల మచ్చలు ఏర్పడ్డాయో అక్కడ అప్లై చేయడం వలన మంచి ఫలితాలు . ఇలా చేయడం ముఖం మీద ఏర్పడిన రంధ్రాలు,మొటిమలు,తెల్ల, నల్ల మచ్చలను తొలగిస్తుంది.

**దంత క్షయ నివారిణిగా..**

నోటిలో దంతక్షయానికి కారణమయ్యే బ్యాక్టీరియాను నిర్మూలించటంలో కలబంద జెల్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. సాధారణ టూత్‌పేస్ట్‌లు కనబర్చే సామర్థ్యం కంటే కలబంద జెల్ రెండింతలు ఎక్కువగా సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆ అధ్యయనాల ద్వారా తెలుస్తోంది. పిప్పిపళ్లకు, దంతక్షయానికి కారణమయ్యే బ్యాక్టీరియాను నివారించటంలో కలబంద కీలకంగా పనిచేస్తుంది. సున్నితమైన దంతాలు ఉన్నవారు కలబంద జెల్‌తో తయారైన పేస్టులతో పళ్లు తోముకుంటే దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. అదే విధంగా కలబంద గుజ్జు మధుమేహం, కీళ్లనొప్పులు, జీర్ణకోశ, స్త్రీ సంబంధమైన వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఈజిప్టు రాణి క్లియోపాత్ర తన చర్మాన్ని మృదువుగా, అందంగా ఉంచుకునేందుకు ఆ కాలంలోనే కలబందను వాడినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. దాన్నలా పక్కనబెడితే.....కలబంద గుజ్జుతో తయారైన జ్యూస్‌ను తాగటం వల్ల సుదీర్ఘకాలం ఎలాంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఈ జ్యూస్‌లో 15 రకాల పోషక పదార్థాలు మిళితమై మంచి శక్తిని ఇస్తాయి.

**కలబంద నూనె..**

కలబంద నూనె వల్ల జుట్టు రాలటం, వెండ్రుకలు తెల్లబడటం, ఎఱ్ఱబడటం, చుండ్రు, ఇంకా తలలో వచ్చే అనేక కురుపులు, దురద వంటి సమస్యలు పోవటమే కాకుండా ఎప్పటికి రావు.

**తయారూ విధానం..**

కలబంద గుజ్జు పావు కిలో తీలుకోవాలి.

కొబ్బరి నూనె పావు కిలో తీసుకోవాలి.

కలబంద మట్టను తీసుకుని, దానిని చీల్చి లోపల వున్న గుజ్జును గీరాలి, ముద్దలుగా వేయవద్దు, గీరితె సాగుతూ వస్తుంది.

ఒక బాండిలో కొబ్బరి నూనెను పో సి, అందులో, ఈ కలబంద గుజ్జును వేసి బాగా నూనెలో కలిసిపోయెటట్టు కలపాలి, బాండి పొయ్యి మీద పెట్టి సన్నని సెగ పెట్టి, కలుపుతూ వుండాలి అడుగు అంటకుండ, నీరు అంతా ఆవిరి ఆయిపోయి నూనె మాత్రమే మిగులుతుంది.

దించెముందు మర్వం లేక ధవనం వేసి కలపాలి, వాసనకు మాత్రమే, వెయ్యక పోయిన పరవాలేదు .

ఈ నూనెను రోజు గోరువెచ్చగా చేసి తలలో కుదుళ్ళకు వ్రాసి బాగా మర్దన చేయాలి .%ళ13ర

%కలబందతో ఆయుర్వేదం

కలబంద (ఆలోవీర) తో ఆయుర్వేదం

కలబంద గుజ్జును చెక్కెరతో కలిపి సేవించడము గాని, రసాన్ని తీసి కలకండతో సేవించిన గాని శరీరానికి చల్లదనాన్ని, ఆరోగ్యాన్ని పొందవచ్చు.

కలబంద రసం, పాలు, నీళ్ళతో కలిపి సేవిస్తే, సెగ రోగం, గనేరియా మెహ వ్యాధులు ఉపశామిస్తాయి.

కలబంద గుజ్జును ఉడికించి వాపులు, గడ్డల పై కడితే తగ్గి పోతాయి.

కలబంద రసం లేదా వేరును పసుపుతో నూరి లేపనము చేసిన స్థానవాపు తగ్గి పోతుంది.

కలబంద రసాన్ని పసుపుతో కలిపి సేవిస్తే లివర్, స్ప్లీన్ వ్యాధులు ఉపశామిస్తాయి.

కాలిన పుండ్లపై కలబంద ఆకులను వేడిచేసి రసమును పిండిన బాధ తగ్గటమే కాక వ్రణాలు త్వరగా మానిపోతాయి.

రోజు ఉదయం సాయంత్రం 1 1/2 అంగుళాల కలబంద ముక్కను భుజించిన చిరకాలంగా నున్న మలబద్దకము తగ్గిపోతుంది.

కలబంద రసం నిత్యం సేవించుచుండిన స్థౌల్యము తగ్గుతుంది.

కలబంద రసాన్ని లేపనము చేసిన అన్ని రకములయిన చర్మ వ్యాధులు, సూర్య తాపము వలన, %శ-=ూ% వలన ఏర్పడు చర్మ రోగాములతో సహా ఉపశామిస్తె.

చర్మ సౌందర్యానికి, ముకములో స్నిగ్ధత్వాన్ని కలిగించడానికి కలబందను ప్యాకులలోను, వివిధ ముకలేపనాలలో ఉపయోగించటమే కాక, దీని గుజ్జును కూడా అంటించవచ్చు.

కఫా వ్యాదులలో కలబంద రసాన్ని పసుపులో కలిపి ఎదురురొమ్ముపై రుద్దిన ఉపశమనం కలుగుతుంది.



పంటి నొప్పి, పండ్లు కదులుట యందు కలబంద రసముతో చిగుల్లపై రుద్ధటము గాని, కలబంద ఆకు ముక్కను నములుట గాని చేయాలి.

దగ్గు నివారణకై 1 స్పూన్, మిరియాలు 1/4 స్పూన్, శొంటి 1/4 స్పూన్, తేనెలో కలిపి సేవించాలి.

కడుపు నొప్పి లోను, కడుపులో గ్యాస్ ఏర్పడినపుడు, గోధుమ పిండి, కలబంద గుజ్జు పై వాము, సైంధవ లవణము, జీలకర్ర కలిపి చపాతీలు చేసుకుని భుజించాలి.

అర్శ మొలల యందు 10 నుండి 30 గ్రాముల కలబంద రసం తాగిస్తూ, కలబంద గుజ్జు పసుపు కలిపి అర్శమొలల పై లేపనము చేయాలి.

చెవి పోటు యందు కొంచెము వేడి చేసి పిండిన కలబంద ఆకు రసాన్ని 1,2 చుక్కలు చెవిలో వేయాలి.

కండ్ల కలక యందు కలబంద ఆకు గుజ్జు కండ్లపై వేసి కట్టాలి.

ఎండాకాలము వడదెబ్బలో కలబంద రససేవనం గ్లుకోస్ వలె పనిచేస్తుంది.

కలబంద గుజ్జును నీళ్ళల్లో బాగా కడిగిన తరువాత మాత్రమే లోపలికి గాని బయటకు గాని తీసుకోవాలి.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM